## విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక






చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 01-08-2025 | సంపుటి : 11 | సంచిక : 179 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం

### ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సిఎం


### అధికారులతో సమీక్షించన చంద్రబాబు



అమరావతి,జూలై31: రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు- రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ఎ÷-లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ఎ÷-లాంటేషన్పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు- అమరావతిలో బయోడైవర్సిటీ- ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# సుంకాలు గమనిస్తున్నాం.. : భారత్

న్యూఢిల్లీ: జులై 31: అమెరికా సుంకాలపై భారత్ స్పందించింది. అమెరికా విధించిన సుంకాల ప్రభావం ఏ మేరకు ఉంటుందనేదానిపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపింది. ఈ వ్యవహారంలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. రైతులు, వ్యాపారవేత్తలతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్యతంహా పరిశ్రమల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రం చెప్పుకొచ్చింది.భారత్పై సుంకాలు విధించిన కాసేపటికే డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్కు శత్రుదేశామైన పాకిస్థాన్తో వాణిజ్యఒప్పందాన్నికుదుర్చుకున్నట్లు ట్రంప్ ప్రకటించారు. పాక్లో భారీ చమురు నిల్వల అభివృద్ధికి ఒప్పందం కుదిరినట్టు ప్రకటనలో చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో



పాకిస్థాన్ నుంచి కూడా భారత దేశం చమురును కొనుకునే అవకాశం ఉంటుందని ట్రంప్ అభిప్రాయం వ్యక్తం చేశారు.భారత్పై మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వక్రబుద్ధి ప్రదర్శించారు. భారత్పై 25 శాతం సుంకాలు విధింస్తూ.. ఉత్తర్వులు జారీ చేసిన ట్రంప్ భారత్పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. రష్యా నుంచి భారత్ భారీగా ఆయుధాలు కొనుగోలు చేసిందని ఆరోపించారు. ఇరాన్ చమురు ఉత్పత్తులను భారత కంపెనీలు మార్కెటింగ్ చేస్తున్నాయని తెలిపారు.రష్యాతో భారత్ ఏ వ్యాపారం చేసుకున్నా తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఉక్రెయిన్పై దాడులు ఆపాలని రష్యాకు అన్ని దేశాలు చెబుతుంటే.. యుద్ధ సమయంలో కూడా భారత్, చైనా మాత్రం రష్యా నుంచి చమురు కొంటున్నాయని విమర్శించారు. భారత్పై ప్రకటించిన 25 శాతం సుంకాలు రేపటి(ఆగస్టు 1) నుంచి అమల్లోకి రానున్నాయి అని ట్రూత్ సోషల్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

### వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది

### ప్రభుత్వం మారుతోందంటూ సింగపూర్÷-కు మెయిల్

### మెయిల్ చేసిన మురళీకృష్ణకు వైకాపాతో సంబంధాలు

### రాజధాని అమరావతి అభివృద్ధికి సింగపూర్ అంగీకారం

### రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు

### మీడియాతో మంత్రి నారా లోకేశ్



అమరావతి,జూలై31: ఆంధ్రప్రదేశ్కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు- తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో దేశంలోనే అతిపెద్ద స్టీల్ఎ÷-లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు- కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు- కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్ ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ- పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు.

# టారిఫ్ షాక్పై భారత్ వ్యూహం.

### పార్లమెంట్లో కేంద్రం ప్రకటన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్పై ఏకపక్షంగా విధించిన 25 శాతం సుంకాలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ గురువారం లోక్సభలో సమగ్ర ప్రకటన చేశారు. ఈ టారిఫ్ల వల్ల భారతీయ వాణిజ్య రంగంపై పడే ప్రభావం, భవిష్యత్ కార్యాచరణపై పార్లమెంట్లో తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య జరిపిన చర్చల్లో 10 నుంచి 15 శాతం టారిఫ్ల గురించే ప్రస్తావన వచ్చిందని, ప్రస్తుత 25 శాతం పెంపు ఆశ్చర్యకరమని ఆయన అన్నారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్న కేంద్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం అమెరికా విధించిన ఈ సుంకాల ప్రభావంపై నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తోందని స్పష్టం చేశారు. దేశీయ పరిశ్రమల భద్రతకు, భారతీయ రైతులు,ఎంఎస ఎంఈలు (సూక్ష్మ, చిన్న, మధ్య



తరహా పరిశ్రమలు), పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. "అమెరికాతో నాలుగు రౌండ్ల ద్వైపాక్షిక సమావేశాలు జరిగాయి. ఈ వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి అనేక కీలక సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఆ చర్చలన్నింటిలోనూ దిగుమతులపై 10 నుండి 15 శాతం టారిఫ్ విధించడంపైనే ప్రధానంగా చర్చ జరిగింది. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై ఇరు దేశాలు సానుకూలంగానే ఉన్నాయి. పలు వర్చువల్ సమావేశాలు కూడా జరిగాయి. అయినప్పటికీ, తాజా ప్రకటన అంచనాలకు విరుద్ధంగా ఉంది. అయినప్పటికీ, మేము మా దేశీయ పరిశ్రమలను పటిష్టంగా రక్షిస్తాం. దేశ ప్రయోజనాల కోసం అవసరమైన ప్రతి చర్యను తీసుకుంటాం" అని పీయూష్ గోయల్ పార్లమెంట్లో తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి భారత్ 16 శాతం తోడ్పాటు అందిస్తోందని.. ప్రపంచంలోని ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఒకటిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

# రెడ్బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు

### మీడియాతో కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు


నెల్లూరు,జూలై31:రెడ్బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. తన పార్టీ వాళ్లను పరామర్శించ డానికి వస్తే తప్పేంటని.. పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నెల్లూరులో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.. రెడ్బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ- కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు.

# పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

### స్పీకర్ ఓంబిర్లతో మర్యాదపూర్వక భేటీ

### సమస్యలపై మనోహర్ లాల్ ఖట్టర్కు వినతులు

న్యూఢిల్లీ,జూలై31: పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి మనోహర్లాల్ ఖట్టర్తో భేటీ- అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు సమర్పించారు. అంతకుముందు బాలకృష్ణకు తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను రోజూ పార్లమెంటుకు వచ్చేందుకు ఉపయోగించే సైకిల్ను చూపించారు. దీంతో బాలయ్య అక్కడ సరదాగా కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్లాల్ ఖట్టర్తో భేటీ- అయ్యారు. హిందూపురం



నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ అఖండ-2 మూవీలో నటిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సింహా, లెజెండ్, అఖండ బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలోని 4వ చిత్రమిది.

# మద్యం కేసులో దొరికిన డబ్బు డిపాజిట్

### సిట్ను ఆదేశించిన ఏసిబి కోర్టు

విజయవాడ,జూలై31: మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్లో డిపాజిట్ చేయాలని సిట్ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు- కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్బీఐ బ్రాంచ్లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు.మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు.

# సంపాదకీయం

శుక్రవారం 01-08-2025

## ట్రంప్ అన్నంతా పనిచేసేశాడు

ఫ్రెండూ ఫ్రెండూ అంటూనే భారత్‌పై 25 శాతం సుంకం బాంబ్‌ను భారత్‌పై వేసిన డోనాల్డ్ ట్రంప్ గట్టి షాక్ ఇచ్చారు. ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఈ ప్రకటన చేశారు.ఆగస్టు 1 నుంచి భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై అమెరికా 25 శాతం టారిఫ్‌ను విధిస్తుందని తెలిపారు.డోనల్ట్ ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, చర్చల కోసం ఈ టారిఫ్‌లను ప్రస్తుతం నిలిపివేశారు.ట్రేడ్ డీల్‌పై చర్చల కోసం ఆగస్టు 1ని తుది గడువుగా నిర్ణయించారు."భారత్‌లో ఏ దేశంలో లేని విధంగా అత్యంత కఠినమైన, అన్యాయమైన వాణిజ్య ఆంక్షలు ఉన్నాయి. అంతేకాక, భారత్ పెద్ద మొత్తంలో సైనిక ఆయుధాలను రష్యా నుంచి కొంటోంది. యుక్రెయిన్‌లో రష్యా చేస్తోన్న దాడులను ఆపాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటుంటే, చైనాతో పాటు భారత్ కూడా రష్యాకు అతిపెద్ద చమురు కొనుగోలుదారుగా ఉంది" అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ రాశారు."ఇవన్ని అంత మంచివి కావు. వీటన్నింటికీ భారత్‌పై ఆగస్టు 1 నుంచి జరిమానాతో సహా 25 శాతం సుంకాలను విధిస్తున్నాం. ఈ అంశంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు, మేక్ అమెరికా గ్రేట్ అగైన్" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.ట్రేడ్ డీల్‌పై భారత్, అమెరికా మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. కానీ, ఇంకా ఎటువంటి ఒప్పందం కుదరలేదు.ఇక ఇప్పుడు పాక్ తో చేతులు కలిపి భారత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 25% సుంకాలు భారత్ పై విధించిన అమెరికా మరోవైపు దాయాది దేశం పాకిస్తాన్‌తో దోస్తీ చేసి చమురు నిల్వాలను అభివృద్ధి చేసే దిశగా డీల్ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. పైగా ఎమో ?ఎవరికి తెలుసు ఏదో ఒక రోజు పాకిస్తాన్ కూడా భారత్‌కు ఇంధనం విక్రయించవచ్చు అని అన్నారు. ఇండియా తమ మిత్ర దేశం అంటూ బిల్డప్ ఇచ్చే ట్రంప్ దాయాదితో చేతులు కలపడం పై రాజకీయ, వాణిజ్య వర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.అయితే ఆ కొద్దిసేపటి తర్వాత మోదీ నా ఫ్రెండ్ ట్రేడ్ డీల్ పై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఇండియా యుఎస్ ప్రకటించిన 25% ట్యారీఫ్ పెనాల్టీ పై ఇంకా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇండియా అధికంగా ట్యారిఫ్స్ విధించడం, బ్రిక్స్ మెంబర్‌గా ఉండటాన్ని సమస్యగా భావిస్తున్నాం. బ్రిక్స్ డాలర్‌కు ముప్పుగా మారింది. ఇది సహించం ట్యారిఫ్ పెనాల్టీ డీల్ పై ఈ వారంతంలో క్లారిటీ వస్తుందని వ్యాఖ్యలు చేశారు .ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఇరుదేశాల పరస్పర ప్రయోజనాల కోసం కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఎలా ఉండబోతుందో అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొంది. దేశ ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామంది. 25% భారత్ పై సుంకం విధించిన డోనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. దక్షిణ కొరియా నుంచి అమెరికాకు వచ్చే వస్తువులపై 15% సుంకం విధిస్తామన్నారు. ట్యారిఫ్‌పై వైట్ హౌస్ బిజీగా ఉందన్నారు. అయితే పాకిస్తాన్ తో భారీ చమురు నిల్వలు అభివృద్ధిపై రెండు దేశాలు కలిపి పని చేస్తాయని అమెరికా కొత్త ఒప్పందం పై సంతకం చేసిందన్నారు. ఇక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఒక చమురు కంపెనీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీనివల్ల మన దేశానికి, ఎకానమీకి తీవ్ర నష్టం. యుఎస్ బెదిరింపులకు పీఎం భయపడకూడదు. పాక్ చైనాతో పాటు యూఎస్ సైతం మనకు పెద్ద సమస్యగా మారిందన్నారు. మరో వైపుఇతర దేశాల నుంచి కొనుగోలు చేసే ఉత్పత్తులపై విధించే పన్నునే టారిఫ్ అంటారు.విదేశీ కంపెనీల పోటీ నుంచి నిర్దేశిత రంగాలను రక్షించేందుకు వివిధ దేశాలు సాధారణంగా ఈ టారిఫ్‌ను వేస్తుంటాయి.10 శాతం బేస్‌లైన్ టారిఫ్ అంటే.. ఒక వస్తువు ధర 10 డాలర్లు ఉంటే, దానిపై 1 డాలర్ పన్ను పడుతుంది. అంటే దిగుమతి చేసుకున్నందుకు మొత్తంగా అయ్యే ఖర్చు 11 డాలర్లు.అమెరికాకు విదేశీ వస్తువులను తీసుకొచ్చే కంపెనీలు ప్రభుత్వానికి ఈ పన్నులు చెల్లించాలి.కంపెనీలు ఈ మొత్తంలో కొంత భాగాన్ని లేదా అదనపు ఖర్చు మొత్తాన్ని వినియోగదారులకు బదలాయిస్తుంటాయి.అమెరికా వస్తువులను దిగుమతి చేసుకునే దేశాలు భారీగా పన్నులు విధిస్తే, అమెరికా దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై కూడా భారీగా పన్నుల వడ్డింపు ఉంటుందని అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు.ట్రంప్ దీన్ని 'రెసిప్రోకల్ టారిఫ్' అంటున్నారు.భారత్‌పై ట్రంప్ 25 శాతం సుంకాలను విధించారు. పెనాల్టీ కూడా వేశారు. ట్రంప్ కోసం నరేంద్ర మోదీ ప్రచారం చేశారు. 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' (ఈసారి ట్రంప్ ప్రభుత్వం) అంటూ నినాదాలు కూడా చేశారు. ఆయన్ను ఒక సోదరుడిలా ఆలింగనం చేసుకున్నారు. అందుకు బదులుగా, ఇలాంటి కఠినమైన సుంకాలను ట్రంప్ భారత్‌పై వేశారు. ఇది ప్రభుత్వ విదేశాంగ విధానపు వైఫల్యం. ఒక వ్యక్తి స్నేహం వల్ల దేశమంతా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది" అని విమర్శించారు.'పరస్పర చర్చల తర్వాత ప్రెసిడెంట్ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని నేను అనుకోను. అమెరికా పరిపాలనా యంత్రాంగంతో మన వాణిజ్య మంత్రి నిత్యం చర్చలు జరుపుతున్నారు. ఈ అంశంపై చర్చల విషయంలో ఏదైనా అభ్యర్థన, డిమాండ్ ఉంటే పరిగణనలోకి తీసుకోవాలి. అప్పుడే భారత్ ఎలాంటి నష్టాన్ని ఎదుర్కోదు" అని బీజేపీ ఎంపీ అశోక్ చవాన్ అన్నారు. టారిఫ్‌లపై ప్రకటనకు ముందు అమెరికా ప్రతినిధుల బృందం ఆగస్టు 25న న్యూఢిల్లీలో వాణిజ్య ఒప్పందంపై ఆరో విడత చర్చలకు రానున్నట్టు అధికారికంగా ప్రకటించడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యను విశ్లేషకులు పరిగణిస్తున్నారు. ఇక, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా నుంచి భారత్ చమురు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది. యుద్ధానికి ముందు 0.2% ఉండగా.. ఇప్పుడు సుమారు 35-40% వరకు పెరిగాయి.

# యువతలో గుండెపోటులు ఎందుకు..



హైదరాబాద్, జూలై 31, ఇటీవల ఉప్పల్‌లో ఓ యువకుడు బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీనికి కారణం అతడికి సడన్ కార్డియాక్ అరెస్ట్ కావడమే. సికింద్రాబాద్‌కు చెందిన 24ఏళ్ల యువకుడు జిమ్‌లో కసరత్తులు చేస్తూ ఇటీవల గుండెపోటుతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇక్కడా గుండెపోటే కారణం. ఇలా ఇటీవల చాలామంది యువకులు ముఖ్యంగా 30 ఏళ్లలోపే గుండెపోటుకు గురవుతున్నారు. వీటన్నిటికీ కారణాలేంటి? ఈ యువత గుండెకు ఏమైంది. అంత వీక్‌గా మనోళ్లు ఉన్నారా? అన్న అంశాలు ఇప్పుడు చర్చనీయాంశం కానున్నాయి.తమ దగ్గరికి వచ్చే గుండె జబ్బు బాధితుల్లో యువకులే ఎక్కువగా ఉంటున్నారని హృద్రోగ నిపుణులు కూడా చెబుతున్నారు. ఒకప్పుడు 50, 60 ఏళ్ల వయసు దాటిన వారిలోనే కనిపించే గుండె జబ్బులు.. ఇప్పుడు 20-30 ఏళ్ల వయసు వారిలోనూ చోటు చేసుకుంటున్నాయని హెచ్చరిస్తున్నారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడడం, కండరాల వాపు వంటి వాటితో పాటు అంతకుముందు కుటుంబంలో ఎవరికో ఒకరికి ఈ జబ్బులు ఉంటేఈ పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. చిన్నప్పటి నుంచే జంక్ ఫుడ్‌ను అధిక మొత్తంలో తీసుకుంటుండటం వల్ల కొవ్వు శాతం పెరిగి గుండె స్పందనల్లో తేడాలొస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొందరికి పుట్టుకతోనే గుండె జబ్బులు వస్తాయంటున్నారు. ఇక మాదక ద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం చేసే వారిలోనూ గుండె సమస్యలొచ్చే ముప్పు అధికమని అంటున్నారు. అందుకే 25 ఏళ్లు దాటినప్పటి నుంచే గుండె ఆరోగ్యాన్ని తెలిపే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.చిన్న వయసులోనే క్రీడాకారులు ఇలాంటి ఆకస్మిక మరణానికి గురైతే హెచ్‌సీఎం- హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి కారణం అయి ఉంటుందన్నారు. ఈ వ్యాధి ఉన్న వారిలో గుండె కండరాలు లావుగా ఉంటాయి. ఇది వంశపారంపర్యంగా వచ్చి ఉంటుంది. వ్యాయామం చేసే సమయంలో గుండె నిమిషానికి 210 సార్లకంటే ఎక్కువగా కొట్టుకోవడం ద్వారా దాని చలనం ఆగిపోయి.. రక్తప్రసరణ జరగకుండా చనిపోతారు. యువకుల్లోనే ఇలాంటివి కనిపిస్తాయి. అథ్లెట్లు, క్రీడాకారులు కొన్ని రకాల స్టెరాయిడ్లు వినియోగించినా కండరాలు అధికంగా సంకోచ వ్యాకోచాలకు గురై ఒక దశలో ఆగిపోయి చనిపోతారు. వ్యాయామానికి ముందు యువకులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. తల్లిదండ్రులకు ఇతర రక్తసంబంధీకులకు గుండెజబ్బులు ఉంటే వారు జాగ్రత్తలు తీసుకోవాలి.అలాగే మధుమేహం, అధిక రక్తపోటు రక్తనాళాలను దెబ్బతీసి, కొవ్వు పేరుకుపోయి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. షుగర్ ఉంటే 2 నుంచి 3 రెట్లు ఎక్కువ ముప్పు ఉంటుంది. కొవిడ్ వైరస్ గుండె కండరాలకు వాపు కలిగించవచ్చు. ఇది కూడా గుండె పోటు ప్రమాదాన్ని పెంచవచ్చు. యువతలో గుండెపోటు నివారించడానికి పండ్లు, కూరగాయలు, చేపలు, చికెన్, తృణధాన్యాల వంటి ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు డాక్టర్లు. రోజూ ఎక్సర్‌సైజులు చేయాలని సూచిస్తున్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు నడుస్తూనో.. వ్యాయామం చేస్తూనో.. గుండెనొప్పితో కుప్పకూలిపోతున్నారు. కార్డియాక్ అరెస్టు కావడమే ఇలాంటి ఘటనలకు కారణం.రక్తనాళాల్లో బ్లాక్‌లు ఉన్నా.. ముందే గుర్తించకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఆహారం ఊపిరితిత్తులకు చేరడం వల్ల రక్తనాళాల్లో అడ్డుపడి మృత్యువాత పడతారు. స్టెరాయిడ్లు వాడకూడదు. చిన్న వ్యాయామాలకైనా.. పరిగెత్తినా అలసటగా ఉంటే వెంటనే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. సడన్ స్ట్రోక్ వచ్చే వారిలో సగం మంది ఆస్పత్రికి చేరకుండానే మరణిస్తున్నారు. గుండెపోటు వచ్చిన తొలి గంటను గోల్డెన్ అవర్ అంటారు.. అప్పుడు తక్షణ చికిత్స అందిస్తే బాధితుడి కాపాడుకోవచ్చు. సీపీఆర్ చేయడం ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలంటున్నారు వైద్యులు.

# రామచంద్రరావు తన మార్క్ చూపిస్తారా?



హైదరాబాద్, జూలై 31, తెలంగాణ బీజేపీలో సంప్రదాయంగా కొనసాగుతున్న పాత నేతల పెత్తనం పోగొట్టి ప్రక్షాళన చేయడం సాధ్యమేనా..? ఇప్పటికైనా పార్టీలో చేరుతున్న ముఖ్య నేతలతో కొత్త కమిటీలు వేస్తారా..? లేక ప్రస్తుతమున్న కమిటీలనే కొనసాగిస్తారా..? కనీసం కమిటీల్లోనైనా కొత్త నేతలకు అవకాశం ఇస్తారా..? లేక కొత్త నేతలు పనికి రారని పాత వారితోనే బండి నడిపిస్తారా? అసలు టీ బీజేపీలో నూతన అధ్యక్షుడు రామచంద్రరావు మార్క్ ఎలా ఉండబోతుంది..? తెలంగాణ బీజేపీ ప్రక్షాళన దిశగా అడుగులు. తెలంగాణ బీజేపీలో ప్రక్షాళన దిశగా అడుగులు పడుతున్నాయంటున్నారు. ప్రస్తుతమున్న కార్యవర్గంలో కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అతి త్వరలో నూతన కార్యవర్గం ఏర్పాటు కాబోతుందన్న ప్రచారం ఊపందుకుంటోంది. అందుకు రాష్ట్ర బీజేపీ పెద్దలు పెద్దఎత్తున కసరత్తు చేస్తున్నారంట. ఆ క్రమంలో కొత్త కార్యవర్గం కూర్పు ఎలా ఉండబోతుందా అన ఆ పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. స్టేట్ చీఫ్‌ని ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు. కొత్త కమిటీల ఏర్పాటు అంశం తెరపైకి రావడంతో ఆశావహులు స్టేట్ చీఫ్ ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. జిల్లా, రాష్ట్ర కమిటీలో స్థానం కోసం ఆశావహులు క్రమంగా పెరుగుతుండటంతో తమకు అవకాశం వస్తుందో..? లేదోననే ఉత్కంఠ నేతల్లో మొదలైంది. కనీసం కమిటీల్లో అయినా కొత్త నేతలకు అవకాశం కల్పిస్తారా..? లేక మొండిచేయి చూపుతారా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆ పార్టీకి విధేయుడిగా ఉన్న రామచంద్రరావుకు అధిష్టాన పెద్దలు పట్టం కట్టారు. మరి నూతనంగా ఏర్పాటు కాబోతున్న కమిటీల్లో ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.. కమిటీల్లో తమ మార్క్ చూపించుకున్న కిషన్, సంజయ్. అధ్యక్షుడిగా బండి సంజయ్ తప్పించిన అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగించారు. కిషన్ రెడ్డి వచ్చాక కమిటీలో పలు మార్పులు జరిగాయి. బండి సంజయ్ ముద్రపడిన పలువురిని తప్పించి కిషన్ రెడ్డి తన టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారనే ప్రచారం జోరుగా జరిగింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కమిటీల్లో తమ మార్క్ చూపించారని గతంలో చెప్పుకున్నారు. మరి ఈ కొత్త కార్యవర్గం అంశంలో రామచంద్రరావు తన మార్క్ చూపిస్తారా? లేదా..? అనేది సస్పెన్స్‌గా మారింది. అయితే స్టేట్ చీఫ్‌గా పార్టీలోని పాత నేతకు అవకాశం ఇవ్వడంతో ఇప్పటికే రచ్చ పీక్ స్టేజీకి చేరుకుంది. కొత్త వారికి అవకాశం కల్పించాలంటున్న నేతలు. కనీసం కమిటీలోనైనా కొత్త వారికి అవకాశం కల్పించాలని వలస నాయకులు ఆశిస్తున్నారు. పార్టీ బలోపేతం అవ్వాలన్నా, పార్టీలో చేరికలు పెరగాలన్నా కొత్త వారికి అవకాశం ఇవ్వాలని పలువురు చెబుతున్నారు. అంతేకాదు కొత్త నేతలను బుజ్జగించేందుకయినా కమిటీల్లో చోటు కల్పిస్తారని పలువురు భావిస్తున్నారు. కానీ అందుకు భిన్నంగా రాష్ట్ర పార్టీ స్పష్టంగా పార్టీ పదవులు పాత వారికేననే ధోరణితో ఉందంట. పాత వారయితేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని, చేరికలు సైతం పెరుగుతాయన్న అంచనాల్లో కమలం పార్టీ ఉన్నట్లు సమాచారం. కొత్త వారికి రాజకీయ పదవుల్లో మాత్రం అవకాశం కల్పించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు కసరత్తు చేస్తున్న కాషాయనేతలు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు కాషాయ పార్టీ ఇప్పటినుంచే వ్యూహాలకు పదును పెడుతోంది. అందుకు అనుగుణంగా కమిటీలను సిద్ధం చేయాలని ప్లాన్ చేస్తోంది. అంతేకాదు త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా పార్టీ కసరత్తును ముమ్మరం చేస్తోంది. ఇతర పార్టీల కంటే ఒకడుగు ముందంజలోనే ఉండాలని పట్టుదలతో ఉంది. అందుకు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలకు వర్క్ షాప్, శిక్షణ తరగతులతో దిశానిర్దేశం చేయాలని చూస్తోంది. అందులో భాగంగానే ఇటు కార్యవర్గాల కమిటీ నియామకం, అటు స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో ఆశావహులు నూతన అధ్యక్షుడిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారంట.

# సిగాచీ పరిశ్రమ అడగడుగునా నిర్లక్ష్యం

మెదక్, జూలై 31, సంగారెడ్డి జిల్లాలో జరిగిన సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో యాభై ఆరు మంది కార్మికులు చనిపోయారు. ఇందులో 46 మంది కార్మికులకు సంబంధించిన మృతదేహాలు, అవశేషాలు దొరకగా, మరో ఎనిమిది మందికి సంబంధించిన ఆనవాళ్లు కూడా లభించలేదు. సిగాచీ పరిశ్రమ యాజమాన్యంతో పాటు ప్రభుత్వం కూడా ఆ ఎనిమిది మంది చనిపోయి ఉంటారని ప్రకటించింది. అయితే సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే కాకుండా ఉత్తర్ ప్రదేశ్, బీహార్, ఒడిశాకు చెందిన కార్మికులు కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాదస్థలాన్ని సందర్శించి మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని కోరారు.అందుకు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం కూడా అంగీకరించి తాము కోటి రూపాయలు మృతి చెందిన వారి కుటుంబాలకు చెల్లిస్తామని, గాయపడిన వారికి ఉచితంగా తమ పరిశ్రమ తరుపున వైద్యసాయం అందిస్తామని చెప్పింది. అయితే ఇప్పటి వరకూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం కోటి రూపాయల పరిహారం చెల్లించలేదు. అయితే కొందరికి మాత్రం పదిహేను లక్షల రూపాయలు మాత్రం ఇచ్చి చేతులు దులుపుకుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆచూకీ లభించని ఎనిమిది మందికి సంబంధించిన వారికి డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేదు. ప్రమాదం జరిగి నెల రోజులవుతున్నా ఇంతవరకూ పరిహారం చెల్లించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మృతి చెందిన కార్మిక కుటుంబాలను ఇటు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోవడం లేదని, అటు ప్రభుత్వం కూడా ప్రమాదం జరిగి ఇన్ని రోజులవుతుండటంతో దాని ఊసే మరిచిపోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై ఏర్పాటయిన నిపుణుల కమిటీ ఇప్పటి వరకూ ప్రభుత్వానికి నివేదిక అందచేయలేదు. ప్రమాదానికి గల కారణం పాత మిషనరీ అని కార్మికులు చెబుతున్నప్పటికీ ఇప్పటి వరకూ సిగాచీ పరిశ్రమ యాజమాన్యానికి సంబంధించి ఈ ఘటనలో ఎవరినీ అరెస్ట్ చేయకపోవడంపై విపక్షాలు సయితం ప్రశ్నిస్తున్నాయి. పైగా మృతి చెందిన కార్మికుల కుటుంబాలలో కొందరికి పదిహేను లక్షలు ఇచ్చి వారిచేత అగ్రిమెంట్లపై సంతకం కూడా సిగాచీ పరిశ్రమ యాజమాన్యం పెట్టించుకుందని, దీనిపై ప్రభుత్వం స్పందించాలని కార్మికుల కుటుంబాలు కోరతున్నాయి.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవ

### ఏఐతో సర్కారీ స్కూళ్లలో పాఠాలు

కరీంనగర్, జూలై 31, తెలంగాణా రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా ఆందోల్, నారాయణపేట, మద్దూర్ గ్రామాలతో పాటు.. పెద్దపెల్లి జిల్లాలోని ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ వంటి గ్రామాలు ఇప్పుడు ఇంటర్నెట్ విప్లవానికి కేరాఫ్ గా నిలుస్తున్నాయి. అయితే ఇంకొన్ని అడుగులు ముందుకేసి.. పట్టణాలు, నగరాల్లోని ప్రైవేట్, కార్పోరేట్ విద్యార్థులు కూడా ఇంకా అందుకోలేని ఆర్టిఫిషియల్ పాఠాలను వింటున్నాయి. ఈ ప్రాజెక్టును ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో.. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా అటు సంగారెడ్డి, ఇటు పెద్దపెల్లి జిల్లాల్లో తొలుత ప్రారంభించింది. హైదరాబాద్ నుంచి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవి శ్రీరాంపూర్ లో 1200 కుటుంబాలుండగా.. ఇప్పటికే 900 ఇళ్లకు టీ ఫైబర్ సేవలందుతున్నాయి. గత ఏడాది 2024, డిసెంబర్ 8వ తేదీనే మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించారు.గత ఏడాది నుంచే ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ టీ ఫైబర్ ద్వారా నిరంతరం శరవేగంతో కూడిన ఇంటర్నెట్ సేవలు ప్రారంభమయ్యాయి. దీంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 నుంచి 10 తరగతి విద్యార్థులకు టీ ఫైబర్ ద్వారా పాఠాలు బోధిస్తున్నారు. ఇందుకోసం మూడు డిజిటల్ బోర్డ్స్ తో పాటు, రెండు కంప్యూటర్ మానిటర్స్ ను ఏర్పాటు చేశారు. ఇప్పుడిక్కడ విద్య వీటి ద్వారానే డిజిటల్ మాధ్యమంలో కొనసాగుతోంది. ఇప్పుడు గూగుల్ వంటి సెర్చ్ ఇంజిన్స్ తో పాటు, పర్‌ప్లెక్సిటీ ఏఐ టూల్ ను కూడా వాడుతున్నారు ఇక్కడి విద్యార్థులు. వాయిస్ మోడ్ లో తమకున్న సందేహాలు, ప్రశ్నలడిగి నివృత్తి చేసుకుంటున్నారు. వీటికి తోడు తెలంగాణా స్కూల్ యాప్ లోకి ఎంటరై పాఠాలకు సంబంధించిన ఇంటరాక్ట్ వీడియోలు చూస్తూ మూస పద్ధతులకు భిన్నంగా విప్లవాత్మక శైలిలో సాగుతోంది అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాల విద్య.గతంలో ఇంటర్నెట్ సిగ్నల్సే దొరకని కాలం నుంచి ఇప్పుడు శరవేగంగా బ్రౌజింగ్ కు ఆస్కారమేర్పడ్డ ఇంటర్నెట్ ను ఒక సానుకూల దృక్పథంతో ఇక్కడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వినియోగిస్తూ మిగిలిన ప్రపంచానికి భిన్నంగా నిలుస్తున్నారు. టీ ఫైబర్ సాయంతో హై స్పీడ్ ఇంటర్నెట్ రావడంతో ఇప్పుడీ గ్రామంలో కేబుల్ కనెక్షన్స్ కూడా తగ్గిపోయి. టీవీలు కూడా ఓటీటీలపైనే నడుస్తున్నాయి. ఇక ఇక్కడి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా ఎదిగినవారెవరైనా ఇంటికి వచ్చినప్పుడు వర్క్ ఫ్రమ్ హోం చేసుకోవడానికీ ఇక్కడ ఏర్పాటు చేసిన హై స్పీడ్ టీ ఫైబర్ ఇంటర్నెట్ ఎంతో ఉపయోగపడుతోంది. మంత్రి శ్రీధర్ బాబు చొరవతోనే తమ గ్రామం ఇంటర్నెట్ విప్లవాన్ని చూసిందంటున్నారు స్థానికులు. ప్రస్తుతం ఆర్నెల్ల వరకూ పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఉచితంగానే టీ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ అందిస్తారు. ఆ తర్వాత బిల్లు చెల్లించే విధానాన్ని తీసుకురానున్నారు. మొత్తంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రాజ్యమేలుతున్న కాలాన.. గ్రామాలు, పట్టణాల్లో ఇంకా రావాల్సిన మార్పులకు ఓ నిలువెత్తు సాక్ష్యంలా ఇప్పుడు అడవి శ్రీరాంపూర్ నిలుస్తోంది.

# అజారుద్దీన్ కే అవకాశం

హైదరాబాద్, జూలై 31, హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది హాట్ టాఫిక్‌గా మారింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో ఇక్కడ బైపోల్ రాగా.. అధికార కాంగ్రెస్ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయం ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రిఈ గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన భారత మాజీ క్రికెటర్, సీనియర్ కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్ , దివంగత నేత పీజేఆర్ కూతురు విజయారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్, నాంపల్లి నుంచి పోటీ చేసి ఓడిపిపోయిన ఫిరోజ్ ఖాన్ తదితరులు రేసులో ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్ మైనారిటీ ప్రతినిధులు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను కలిశారు. కేబినెట్‌లో మైనారిటీలకు ప్రాతినిధ్యం లేనందున.. కనీసం ఈ ఉప ఎన్నిక టికెట్‌ను తమ వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.


### మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులకు పాల్పడిన వాకాడు మండల తహసిల్దార్ ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి(విజయసారథి):వాకాడు మండల తహశీల్దార్ కార్యాలయంలో విఆర్వో గా పని చేస్తున్న మహిళా ఉద్యోగిని సంవత్సర కాలంగా మానసికంగా, లైంగిక వేధింపులు చేస్తున్న వాకాడు మండల తాసిల్దార్ ను విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు వాకాడు మండల తహసిల్దార్ తన కార్యాలయంలో వీఆర్వో గా పని చేస్తున్న మహిళా ఉద్యోగిని సంవత్సర కాలంగా ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాల ద్వారా వేదింపులు గురి చేసేవాడని మరియు మానసికంగా, లైంగిక వేధింపులు చేసేవాడనీ, దీనిపై నేడు ఆంధ్రప్రభ దినపత్రికలో కోరిక తీర్చావంటే.... కోరింది ఇస్తా అనే శీర్షికతో కథనం వెలువడింది. అలాగే సదరు మహిళా విఆర్ఓ జిల్లా కలెక్టర్ కు ఈ విషయంపై ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ కథనం పై విచారణ జరిపి విషయం వాస్తవమని తెలియడంతో సదరు వాకాడు మండల తహశీల్దార్ రామయ్య ను విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే దీనిపై ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ ఎస్డీసీ రోజ్ మాండ్ ను విచారణ అధికారిగా నియమించి సమగ్ర సమాచారం అందించాలని తెలిపారు.జిల్లా నందలి పనిచేస్తున్న ఉద్యోగులు తమ కార్యాలయాలలో ఉన్న మహిళా ఉద్యోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, మానసికంగా, లైంగికంగా వేధింపులు చేయరాదని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బీసి రిజర్వేషన్లు... ఓవర్ టూ ఢిల్లీ

హైదరాబాద్, జూలై 31, రేపటి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభావితం చేసే బీసీ రిజర్వేషన్ పైనే అందరి దృష్టి కేంద్రీకరించబడి ఉంది. ఈ విషయంలో ఏ పార్టీ ఏవిధంగా స్పందిస్తున్నారు అనే విషయాలపై బీసీ వర్గాలు సునిశితంగా పరిశీలిస్తున్నారు. అయితేప్రస్తుతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఏవిధంగా స్పందించాలని విషయంలో కొన్ని రాజకీయ పక్షాలు ఇంకా మల్లగుల్లపడుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదానికి పంపింది. అయితే ఈ విషయంలో బిల్లుకు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ అనుకూలంగా లేనట్లు కనిపిస్తున్న తరుణంలో రాష్ట్రపతి ఆమోదముద్ర కు సమయం పడే అవకాశముంది. దీంతో ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసి గవర్నర్ కు పంపి తమ చిత్తశుద్ధి చాటుకున్నారు. అయితే బీసీ రిజర్వేషన్ల కు వ్యతిరేకం కాదని ఒకవైపు ప్రకటిస్తూనే, మరోవైపు ఈబీసీ రిజర్వేషన్ల బిల్లులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించినందుకు బీజేపీ అడ్డుతుగులున్నట్లు స్పష్టమౌతుంది. అయితే ఈ బిల్లు విషయంలో బిఆర్ఎస్ పార్టీ మాత్రం ఇంకా డైలమాలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఎలాగైనా బీజేపీ ఈ బిల్లు సమర్థించదని తెలిసి కూడా కాంగ్రెస్ బిల్లు ప్రవేశపెట్టిందని, ఆ పార్టీకి రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ అధినాయకులు విమర్శలకు పరిమితమయ్యారు.అయితే కేసీఆర్ కూతురు కవితక్క మాత్రం ఈ బిల్లును స్వాగతిస్తూ, సంబరాలు చేసుకోవడంతో తన రాజకీయ పరిణతిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తన విధిని తాను నిర్వర్తించిందని, బిల్లు ను సమర్థిస్తూ ప్రకటన చేయడంలో తప్పేమీ లేదని ఆమె తన వైఖరి స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా బీసీ లకు మద్దతుగా బిల్లు ఆమోదిస్తే దాన్ని వ్యతిరేకించడం వారి నుంచి పార్టీ దూరం కావడమేనని ఆమె భావించినట్లున్నారు. అందుకే ఎలాంటి భేషజాలు లేకుండా సమర్థించారు. ఎలాగోలా ఈ అవకాశం వచ్చినా అందిపుచ్చుకోవడం తెలుసుకున్న కవిత, ఈ విషయంలో పార్టీ తీసుకున్న స్టాండ్ కు వ్యతిరేకంగా స్పష్టమైన ప్రకటన చేస్తూ కేటీఆర్ కన్నా తనకు రాజకీయాలపై ఎక్కువ అవగాహన ఉందని మరోసారి చాటి చెప్పారు. కానీ ఈ విషయంలో బిఆర్ఎస్ మాత్రం ఏవిధంగా స్పందించాలని మీమాంసలో కొట్టుమిట్టాడుతునే ఉన్నారు.అయితే స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపుగా మరో అడుగు ముందుకు వేసేందుకు సిద్ధమైంది. బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు కొంత సమయం పట్టినా, ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదముద్ర వేసేందుకు తాత్సారం చేసినా తమ పార్టీ మాత్రం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కు అనుగుణంగా బీసీ అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చి రంగంలోకి దింపుతామని ఇదివరకే ప్రకటించడం బిఆర్ఎస్ నేతలకు మింగుడుపడడం లేదు. కనీసం బిల్లు విషయం పక్కనబెట్టి తమ పార్టీ కూడా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించేందుకు సైతం అధైర్యం చేయడం లేదు. ఈ విషయంలో పార్టీ జిల్లా, మండల స్థాయి బీసీ నాయకులు పార్టీ నేతలపై ఒత్తిడి తెస్తున్నా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వాన్ని కోల్పోయి, ఎంపీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలుచుకోలేక, ఎంఎల్సీకి పోటీ కూడా చేయలేని పరిస్థితుల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మరోవైపు ట్యాపింగ్, కార్ రేస్, కాళేశ్వరం తో పాటు మరెన్నో కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న ఈ సమయంలో కనీసం కిందిస్తాయి కేడర్ ను నిలుపుకునేందుకు అవకాశమున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో త అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నాల్లో భాగంగా కార్యక్రమాలు రూపకల్పన చేసుకుంటున్నారు. కానీ ప్రధానమైన బీసీ నినాదం స్తానిక ఎన్నికలను ప్రభావితం చేస్తుందని, ఈ విషయంలో తాము పార్టీ పరంగా 42 శాతం లేక ఇంకా ఎక్కువగా రిజర్వేషన్ బీసీలకు ఇస్తామని ప్రకించే విషయంలో ఆ పార్టీ నేతలు సంశయిస్తున్నారు. బీసీ లను మోసం చేసేందుకు కాంగ్రెస్ బీసీ బిల్లు, ఆర్డినెన్స్ చేస్తున్నారని విమర్శలకే పరిమితమవుతున్నారు.నామినేటెడ్ పదవుల్లో కూడా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే బీసీ నాయకులకు పెద్దపీట వేసేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొన్ని నియోజకవర్గాల్లో ఓసీ స్థానాలకు కేటాయించిన నామినేటెడ్ పదవులను బీసీ లకుకేటాయించే విషయంలో ముందుచూపు ప్రదర్శించింది. రాష్ట్రంలో నిర్ణయాత్మకమైన ఓటు కలిగి ఉన్న బీసీ లకు ప్రాధాన్యత ఇచ్చే విషయంలో కాంగ్రెస్ వడివడిగా అడుగులు వేస్తున్న ఈ సమయంలో ఇంటిపోరుతో ఇబ్బందులు పడుతున్న బిఆర్ఎస్ భవితవ్యంపై ఆ పార్టీలోని నాయకులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎవ్వరూ తగ్గేదేలే అన్నట్లున్నారు..! బిల్లు ఆమోదం కోసం ఎందాకైనా వెళ్తామంటోంది తెలంగాణ ప్రభుత్వం. రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆగస్ట్ 5 నుంచి 7 వరకు ఢిల్లీ వేదికగా రేవంత్ బృందం కార్యాచరణ అమలు చేయనుంది. సామ-దాన-భేద దండోపాయం ద్వారా బీసీ రిజర్వేషన్లను సాధిస్తామంటున్నారు ప్రభుత్వ పెద్దలు.మీరేంటి బీసీల కోసం పోరాడేది.. అసలు పోరాటమంటే ఏంటో చూపిస్తామంటోంది బీఆర్ఎస్. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రపతిని కలుస్తామంటున్నారు కారుపార్టీ నేతలు. ఢిల్లీ రావాలని కేసీఆర్‌ను నేతలు కోరగా.. సరే వెళ్లి కలుద్దామని చెప్పినట్లు తెలుస్తోంది. ఆతర్వాత కూడా ఫలితం లేకపోతే.. మున్ముందు ఇంకాస్త దూకుడుగా ముందుకెళ్తామంటున్నారు నేతలు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలాడుతోందని.. దమ్ముంటే కార్పొరేషన్ చైర్మన్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.ఇటు బీజేపీ నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్నారు. అది ఃఅ బిల్లు కాదు.. ముస్లిం రిజర్వేషన్ బిల్లు అంటున్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేషన్లను తొలగిస్తేనే బిల్లుకు మద్దతిస్తామంటున్నారు.ఎమ్మెల్సీ కవిత సైతం బీసీ బిల్లు సాధన కోసం పోరుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న అర్డినెన్స్ అంశంపై ప్రభుత్వం సుప్రీంకోర్టు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు కవిత.మొత్తంగా? ఓవర్ టు ఢిల్లీ అంటున్నాయి తెలంగాణలోని పొలిటికల్ పార్టీలు. మరి పార్టీల ఒత్తిడితో కేంద్రం దిగొస్తుందా..? బిల్లుకు ఆమోదం తెలుపుతుందా..? అన్నది చూడాలి.

## వస్తానంటున్న... రాజాసింగ్



హైదరాబాద్, జూలై 31, ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి వార్తల్లో నిలిచిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వరుసగా స్వామీజీలను దర్శించుకుంటున్నారు. ఈ రోజు శంఖేశ్వర్ భవన్‌లో కొలువైన పూజ్య ఆచార్య శ్రీ సూరీశ్వర్జీ మహారాజ్ ను దర్శించుకున్నారు. అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాష్ట్ర-సంత్ శ్రీ లలితప్రభ జీ, శ్రీ చంద్రప్రభ జీని సైతం దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. వీరి ఆశీర్వాదంతో సమాజం, దేశ సేవ చేయాలనే తన సంకల్పానికి మరింత శక్తి లభిస్తుందన్నారు. ఈ వివరాలను రాజాసింగ్ తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు. అయితే.. రాజాసింగ్ వరుసగా స్వామీజీలను కలిసి ఆశీర్వాదాలు తీసుకుంటుండడం హాట్ టాపిక్ గా మారింది. బీజేపీకి రాజీనామా చేసిన తర్వాత ఆయన ఏ పార్టీలోనూ ఇంత వరకు చేరలేదు. భవిష్యత్ కార్యాచరణపై ఆయన త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తారని.. ఈ నేపథ్యంలోనే స్వామీజీలను కలిసి ఆశీర్వాదాలు తీసుకుంటున్నారన్న చర్చ సాగుతోంది. 2014, 18, 23 ఎన్నికల్లో బీజేపీ నుంచి గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల బరిలో దిగిన రాజాసింగ్ హ్యాట్రిక్ విజయాలు అందుకున్నారు. 2018-23 మధ్య ఆయన ఓ సారి పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఓ వర్గంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న విమర్శల నేపథ్యంలో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే.. గత అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. సస్పెన్షన్ ఎత్తివేసి మళ్లీ గోషామహల్ నుంచి పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించింది బీజేపీ. ఆ ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. బీజేపీ నుంచి 2023లో తెలంగాణలో గెలిచిన ఎమ్మెల్యేలందరిలో రాజాసింగ్ మాత్రమే పార్టీలో సీనియర్. అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా గెలిచింది కూడా ఆయనే. ఈ నేపథ్యంలో బీజేపీ శాసనసభా పక్ష నేత పదవి తనకు ఖాయమని రాజాసింగ్ భావించారు. కానీ పార్టీ హైకమాండ్ మాత్రం మహేశ్వరరెడ్డికి అవకాశం ఇచ్చింది. అనంతరం వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగాలని ఆశించారు. కానీ మాధవిలతను అక్కడి నుంచి పోటీకి దించింది బీజేపీ హైకమాండ్. ఈ రెండు విషయాల్లో తీవ్ర మనస్థాపానికి గురైన రాజాసింగ్.. పార్టీ పెద్దలను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తూ వచ్చారు.ముఖ్యంగా రాష్ట్రంలో అగ్రనేతలు అని చెప్పుకునే వారే పార్టీ ఎదగకపోవడానికి కారణమని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో పార్టీ అధ్యక్షుడిగా రామ్ చందర్ రావును నియమించిన రోజే ఆయన రాజీనామా చేశారు.

## కాలువలో పడిన వ్యక్తిని కాపాడిన కార్పొరేటర్

సికింద్రాబాద్అర్ధరాత్రి కాలువలో పడిన గుర్తు తెలియని వ్యక్తిని కార్పొరేటర్ కాపాడిన ఘటన సికింద్రాబాద్ లో చోటు చేసుకుంది. నిన్న అర్ధరాత్రి మెట్టుగూడ ఆర్ యూ బీ కామన్ వద్ద నాలాలో గుర్తు తెలియని వ్యక్తి పడి పోయిన విషయాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే కార్పొరేటర్ రాసూరి సునీతకు సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన ఆమె పోలీసులకు, హైడ్రా సిబ్బందికి సమాచారమిచ్చి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బందిని సమన్వయం చేసి రెస్క్యూ చేసి ఆ వ్యక్తిని బయటకు తీశారు. అంబులెన్స్ లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆ వ్యక్తి గాంధీ నగర్ వాసిగా గుర్తించినట్లు సునీత తెలిపారు. వెంటనె స్పందించి వ్యక్తిని కాపాడిన కార్పొరేటర్ ను స్థానికులు అభినందించారు.

## స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని గర్జించిన ధీరుడు బాలగంగాధర తిలక్

-నేడు అయిన వర్ధంతి



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని స్వాతంత్ర పోరాటంలో గర్జించిన ధీరుడు లోకమాన్య బాలగంగాధరతిలక్. దేశవ్యాప్తంగా సామాన్యప్రజల్ని భారతజాతీయోద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో బాలగంగాధర తిలక్ సఫలీకృతుడయ్యారు. అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడు గా భావిస్తారు.అతను జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించడం తో ఆయనను భారతజాతీయోద్యమ పితగా పేర్కొంటారు.ఇతనికి లోకమాన్య అనే బిరుదు కూడా ఉంది.మహాత్మా గాంధీ అతన్ని "ఆధునిక భారతదేశపు మేకర్" అని పిలిచారు. బాలగంగాధరతిలక్ 1856 జులై 23వ తేదీన మహారాష్ట్ర లోని రత్నగిరిలో జన్మించాడు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు. తల్లి పార్వతీ బాయి ఆధ్యాత్మిక సంపన్నురాలు, బాల్యం లో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణితశాస్త్రంలో ఆయన విశేష ప్రతిభ కనబరచేవాడు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటితనం ఆయనకు సహజం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్యనభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకడు. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు ఆయన తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకువచ్చింది. పుణె ఆంగ్లోవెర్నాకులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్యసించాడు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే ఆయన తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయాడు.మెట్రిక్యులేషన్ చదువుతున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక దక్కన్ కళాశాలలో చేరాడు. 1877లో తిలక్ గణితశాస్త్రంలో ప్రథమశ్రేణిలో పట్టభద్రుడయ్యాడు. ఆ తర్వాత తనచదువును కొనసాగించి ఎల్.ఎల్.బి. పట్టా కూడా పొందాడు తిలక్. 1890లో కాంగ్రెస్ లో సభ్యుడుగా చేరాడు. కానీ త్వరలోనే తిలక్ కు కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని నమ్మాడు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరివారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను "ప్రార్థించు, వినతి, నిరసన" చెయ్యడానికే పరిమితమైంది. తిలక్ దాని గురించి చాలా ఘాటైన విమర్శలు చేశాడు. "మీరు సంవత్సరానికొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు." అని, "అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునేవాళ్ళ సంఘం (బెగ్గర్స్ ఇన్స్టిట్యూషన్)" అన్నాడు. కాంగ్రెస్ సమావేశాలను 3-డే తమాషాగా అభివర్ణించాడు. "స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను." అని గర్జించాడు.""1907లో మహారాష్ట్రలోని సూరత్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోయింది. మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టుకున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్ మద్దతుదారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంతా ఒకటయారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్యవిద్యావిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిచాడు - అది భారతీయ సాంస్కృతికవారసత్వాన్ని అగౌరవపరచి భారతీయ విద్యార్థులను చిన్నబుచ్చేవిధంగా ఉందని. ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చనే ఉద్దేశం బాలగంగాధరతిలక్ ది. భారతీయులకు భారతీయ సంస్కృతి గురించి, భారతదేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం. అందుకే అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ని స్థాపించాడు. ఆ తర్వాత తాను నడిపిన పత్రికలు మరాఠా(ఆంగ్ల పత్రిక), కేసరి(మరాఠీ పత్రిక) లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశాడు. బాల్యవివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించాడు. జాతీయస్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలిపెట్టలేదు. మొట్టమొదటిసారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం తిలక్ మొదలుపెట్టాడు. పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో తిలక్ కు ఒకటిన్నరేళ్ళు కారాగారశిక్ష పడింది. విడుదలయ్యాక స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించాడు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆరేళ్ళు ప్రవా సశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే గీతారహస్యం అనే పుస్తకం రాశాడు, చరిత్రకారుడు కూడా.స్థాపించి దాని లక్ష్యా లను వివరిస్తూ మధ్యభారతదేశంలో గ్రామగ్రామానా తిరిగాడు. అనీబిసెంటు మొదలుపెట్టి హోంరూల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసింది. కొనసాగుతున్న సమయంలో ఒక కోర్టుకేసులో లండనుకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడే, అంటే 1917 ఆగస్టులో అప్పటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాంటేగు బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన భారతదేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి వీలుగా పాలనాంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యాన్నివ్వడమే

## ఫ్యూచర్ సిటీకి గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు

హైదరాబాద్, జూలై 31,తెలంగాణలో 'ఫ్యూచర్‌సిటీ'కి అనుసంధానంగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణం ప్రారంభం కానుంది. ఓఆర్ఆర్ నుండి ఆర్ఆర్ఆర్ వరకు 41.5 కిలోమీటర్ల ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డును రెండు దశల్లో నిర్మిస్తారు. మొత్తం రూ.4,621 కోట్లతో నిర్మించే ఈ రోడ్డు వల్ల మహేశ్వరం, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. 100 మీటర్ల వెడల్పు, మెట్రో కోసం రిజర్వ్ చేసిన స్థలం దీని ప్రత్యేకతలు. ఈ ప్రాజెక్టుతో ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ సౌత్ పార్ట్‌లో దాదాపు 30 వేల ఎకరాల్లో ప్రతిష్టాత్మకంగా ఈ నగరాన్ని నిర్మిస్తున్నారు. అందులో భాగంగా ఔటర్ రింగు రోడ్డు.. రీజినల్ రింగు రోడ్డును కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ రహదారికి తాజాగా మార్గం సుగమమైంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలోని రావిర్యాల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగంలోని ఆమనగల్లు వరకు నిర్మించనున్న ఈ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు ఖరారయ్యాయి. దీనికి 'రతన్ టాటా రోడ్డు' అని నామకరణం చేయడం విశేషంఈ మొత్తం 41.5 కిలోమీటర్ల రహదారిని రెండు దశల్లో నిర్మించనున్నారు. మొదటి దశలో రావిర్యాలలోని టాటా ఇంటర్‌ఛేంజ్ నుంచి మీర్‌ఖాన్‌పేట వరకు 19.20 కిలోమీటర్లు నిర్మిస్తారు. రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆమనగల్లు వరకు 22.30 కిలోమీటర్ల మేర నిర్మిస్తారు. హెచ్ఎండీఏ టెండర్లను ఖరారు చేయడంతో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 'ఫ్యూచర్‌సిటీ' ప్రాజెక్టుకు ఈ రహదారి కీలక అనుసంధానం కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌లో మరో అత్యాధునిక వ్యాపార, వాణిజ్య కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లోని ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. స్కిల్స్ యూనివర్సిటీకి కూడా ఈ రోడ్డు అనుసంధానం కావడం అదనపు ప్రయోజనంనిర్మాణ వ్యయం మె?త్తం రూ. 4,030 కోట్లు కాగా.. 1,003 ఎకరాల భూసేకరణ కోసం రూ. 591 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డులో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలు ప్రత్యేకతలు చేర్చారు. రహదారిని మొత్తం 100 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం 3+3 వరుసల రహదారిగా నిర్మాణం చేపడుతున్నారు. భవిష్యత్తులో అవసరమైతే దీన్ని 4+4 వరుసలకు విస్తరించవచ్చు. రహదారి మధ్యలో 20 మీటర్ల స్థలాన్ని మెట్రో లేదా రైల్వే ప్రాజెక్టుల కోసం రిజర్వ్ చేశారు. మూడు లైన్ల సర్వీస్ రోడ్డుతో పాటు 2 మీటర్ల గ్రీన్‌బెల్ట్, 3 మీటర్ల సైకిల్ ట్రాక్, 2 మీటర్ల ఫుట్‌పాత్, 2 మీటర్ల యుటిలిటీ కారిడార్‌ను కూడా నిర్మిస్తున్నారు.ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య మొత్తం 11 గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను నిర్మించాలని ప్రభుత్వం గతంలో ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా రావిర్యాల-ఆమనగల్లు రహదారి నిర్మాణానికి అడుగులు పడటం మొదటి విజయం. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు, లక్షలు, కోట్లలో ఉండగా.. రేడియల్ రోడ్డు అందుబాటులోకి వస్తే ధరలు మరింత పెరగనున్నాయి.

## ముద్రా పేరుతో మాయ...

కరీంనగర్, జూలై 31,ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ తిప్పనేని రామదాసప్పను తెలంగాణ సీఐడీ అధికారులు అమరావతిలో అరెస్టు చేశారు. రైతులు, నిరుద్యోగులు,రోజువారీ కూలీలను లక్ష్యంగా చేసుకుని ఉద్యోగాలు, అధిక వడ్డీల పేరుతో 2 మంది బాధితుల నుంచి రూ.140 కోట్లు వసూలు చేసిన కేసులో రామదాసప్పతో పాటు ఆయన కుమారుడు తిప్పనేని సాయి కిరణ్‌ను హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు.సీఐడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 2 వేల మార్కెటింగ్ మేనేజర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నిందితులు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. ఆ ప్రకటనలు చూసిన పలువురు నిరుద్యోగులు రెండు రాష్ట్రాలకు చెందిన పలువురు బాధితులు వారిని సంప్రదించారు. వారి బలహీనతను అసరా చేసుకున్న నిందితలు వారి వద్ద పెద్ద మొత్తాల్లో నగదు వసూలు చేశారు. అనంతరం వారికి ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పి రైతుల నుంచి పెట్టుబడులకు ఉసికొల్పారు. వారినుంచి పెట్టుబడులు తేకుంటే మీ జీతం నుంచి తీసుకుంటానని, సర్టిపికెట్లు ఇవ్వనని వేధించాడు. ఈ విషయమై తెలంగాణ, ఏపీలలో పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగాఈ విషయమై తీగలాగితే పెద్ద డొంక కదిలింది. ఉద్యోగాలు, అధిక వడ్డీల పేరుతో కోట్లు కొల్లగొట్టినట్లు తేలడంతో కేసును సీఐడీకి అప్పగించారు. విచారణ జరిపిన సీఐడీ ఇద్దరినీ అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించింది.కేంద్రప్రభుత్వ ప్రధాన మంత్రి ముద్ర యోజన పేరుతో రామదాసప్ప నాయుడు సహకార సంఘాన్ని స్థాపించాడు. ఇది ప్రభుత్వ సంస్థ అని నమ్మించాడు. ఈ సంఘంలో పెట్టుబడి పెడితే డిపాజిట్లపై అధిక వడ్డీని ఇస్తానని, సభ్యులుగా చేరిన వారికి శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలను ఇస్తానని హామీ ఇచ్చాడు. సొసైటీని త్వరలో ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకుగా మారుస్తామని కూడా అతను చెప్పాడు. ఈ హామీలు, ముఖ్యంగా వార్తపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల్లో 2,000 'ప్రభుత్వ మార్కెటింగ్ సూపర్‌వైజర్' ఉద్యోగాలను ఇస్తామని మభ్య పెట్టాడు. దీనికోసం1,600 మంది ఉద్యోగులను నియమించుకున్నాడు. ఆ సమయంలో వారి ఒరిజనల్ సర్టిఫికెట్లను కూడా తీసుకున్నారు.బాధితులను వాటా మూలధనం , పెట్టుబడి బాండ్లను కొనుగోలు చేసే నెపంతో డబ్బు డిపాజిట్ చేయమని కోరారు.ఇక రైతులు, చిన్నవ్యాపారుల నుంచి డిపాజిట్లు సేకరించాలని మార్కెటింగ్ సూపర్‌వైజర్లుగా నియమించబడిన ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు. డిపాజిట్ లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైన ఫలితంగా ఉద్యోగుల జీతాల నుండి కోతలు విధించారు. అయితే ఉద్యోగం నచ్చక రాజీనామా చేసిన వారికి వారి సర్టిఫికెట్లు, రిటర్న్‌లను ఇవ్వడానికి నిరాకరించారు. కాగా ప్రజల నుండి వసూలు చేసిన పెద్ద మొత్తాలను ఆంధ్రప్రదేశ్‌లోని లిమిటెడ్ ద్వారా పారిశ్రామిక ప్లాట్లను కొనుగోలు చేయడానికి మళ్లించారని దర్యాప్తులో తేలింది. మోసపూరిత సొసైటీ సుమారు 330 శాఖలను తెరిచి 2,000 మందికి పైగా బాధితులను మోసం చేసిందని భావిస్తున్నారు.కాగా బాధితుల ఫిర్యాదుతో తెలంగాణ అంతటా నల్లకుంట, కాచిగూడ, గంభీరావుపేట, రామాయంపేట, దుబ్బాక, వేములవాడ, అచ్చంపేట, ఆత్మకూర్ సహా వివిధ పోలీస్ స్టేషన్లలో నిందితులపై కేసులు నమోదయ్యాయి. ఐపీసీ సెక్షన్లు 406 (నేరపూరిత నమ్మక ద్రోహం), 420 (మోసం), 506 (నేరపూరిత బెదిరింపు), 409 (ప్రభుత్వ ఉద్యోగి లేదా బ్యాంకర్ ద్వారా నేరపూరిత నమ్మక ద్రోహం), మరియు తెలంగాణ ఆర్థిక సంస్థల డిపాజిట్ల రక్షణ చట్టం, 1999 లోని సంబంధిత నిబంధనల కింద నమోదు చేశారు. కాగా. సేకరించిన నిధులను ఎక్కడికి తరలించారు.

# లిక్కర్ కేసు...నెక్స్ట్ అరెస్టులేనా

విజయవాడ, జూలై 31,లిక్కర్ కేసు దర్యాప్తు స్పీడప్ అయింది. మూడు నెలలుగా వరుస పెట్టి అరెస్టులు నడుస్తున్నాయ్. లాస్ట్‌కు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని కూడా సిట్ అరెస్ట్ చేసి జైలుకు పంపింది. ఆ తర్వాత మూమెంటమ్ ఇంకా స్పీడప్ అయినట్లు కనిపిస్తోంది. సాధ్యమైనంత త్వరగా ఈ కేసును పూర్తిగా కోర్టు మెట్లెక్కించే ప్రయత్నం జరుగుతోంది. అంతిమ లబ్ధిదారుడని చెప్తున్న వ్యక్తి టార్గెట్‌గా..పకడ్బందీగా ఆధారాలు, నగదు సీజ్‌తో లిక్కర్ కేసును సిట్ మరింత స్ట్రాంగ్ చేస్తుదంటున్నారు.ఇప్పటివరకు స్కామ్ లేదు..లావాదేవీలు లేవు..అంతా ట్రాన్సపరెంట్‌గా జరిగిందని..తమను ఇబ్బంది పెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ వస్తున్నారు వైసీపీ అగ్రనేతలు. లిక్కర్ కేసు నిందితుల అకౌంట్లు, వారి కంపెనీలకు సంబంధించి సిట్ ఇప్పటికే 62.85 కోట్లు విలువ చేసే నగదు, ఇతర వస్తువులను సీజ్ చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో 11 కోట్ల రూపాయలు పట్టుకుంది. సేమ్‌టైమ్‌లో ఏ4గా ఉన్న వరుణ్‌ను అరెస్ట్ చేసింది. లిక్కర్ కేసులో ఏ1గా ఉన్న రాజ్‌కసిరెడ్డి ఇచ్చిన ఇన్ఫోతోనే..వరుణ్ అరెస్ట్‌తో నగదు సీజ్ జరిగిందని అంటున్నారు.హైదరాబాద్ శివార్లలోని ఓ గెస్ట్ హౌస్ లో అట్టపెట్టెల్లో దాచిన నోట్ల కట్టలను ఏపీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగర శివార్లలోని కాచారం గ్రామంలో సులోచన ఫార్మ్ హౌస్ లో భారీగా నగదు దాచినట్లు అందిన పక్కా సమాచారంతో దాడులు చేసి నగదు సీజ్ చేశారు. ఈ డబ్బు లిక్కర్ స్కాంలో వచ్చిన కమిషన్ డబ్బుగా పోలీసులు చెబుతున్నారు. ఏ40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో సిట్ పోలీసులు సులోచన ఫార్మ్ హౌస్‌లో తనిఖీ చేయగా 12 అట్ట పెట్టెల్లో రూ.11 కోట్లు నగదు బయటపడింది.భారీగా నగదు లభించడంతో లిక్కర్ స్కామ్‌లో సిట్‌కు పెద్ద ఆధారం దొరికినట్లు అయింది. అంతేకాకుండా సిట్ మొదటి నుంచి చెబుతున్నట్లు హైదరాబాద్ కేంద్రంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారిందని ఈ ఘటన రుజువు చేసిందని అంటున్నారు. లిక్కర్ స్కాం కేసులో ఏ1గా ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఏ40 వరుణ్ ప్రధాన అనుచరుడుగా చెబుతున్నారు. వరుణ్‌తో పాటు ఇదే కేసులో మరో ఏ12 చాణక్య లిక్కర్



స్కాంలో కమిషన్ డబ్బు వసూలు చేసేవారని సిట్ పోలీసులు చెబుతున్నారు.ఈ ఇద్దరిని గతంలోనే అరెస్టు చేయగా, కమిషన్ కోసం వసూలు చేసిన డబ్బుపై ప్రశ్నించడంతో ఈ డంప్ బయటపడినట్లు తెలుస్తోంది. అయితే దొరికిన డబ్బు తమదని నిందితులు ఒప్పుకోకపోవచ్చు. తాము ఎలాంటి సమాచారం ఇవ్వకున్నా భయపెట్టి సంతకాలు చేయించారని కూడా రివర్స్ అలిగేషన్స్ చేయొచ్చు. ఈ నగదు సీజ్‌తోనే అంతా జరిగిపోతుందని అనుకోవడానికి అవకాశం ఏం లేదు. కానీ సిట్‌కు ఇదొక అస్త్రంగా మారొచ్చంటున్నారు.లిక్కర్ కేసులో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్ రాబోతుందన్న ఊహాగానాలకు ఈ డెవలప్‌మెంట్స్ బలం చేకూరుస్తున్నాయి. పెద్దఎత్తున నగదు దొరకడంతో కీలక మలుపు తిరిగినట్లు అయింది. ఇప్పటివరకు అకౌంట్లలో ఉన్న బ్యాలెన్స్, ఆస్తులను, వస్తువులను జప్తు చేశారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏకంగా 11 కోట్ల రూపాయల నగదు దొరికింది. ఇది కీలక ఆధారంగా..స్కామ్ జరిగిందని ప్రూవ్ చేయడానికి సిట్‌కు ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.అయితే ఈ పరిణామాలను బట్టి చూస్తే లిక్కర్ కేసులో త్వరలో పెద్ద తిమింగలం అరెస్ట్ పక్కా అంటూ టీడీపీ ఇస్తున్న లీకులు నిజం కాబోతున్నాయన్న టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేసింది సిట్. లిక్కర్ వ్యవహారంలో ఆయనే కీలక సూత్రధారుడని మొదటి నుంచి ఆరోపిస్తూ వస్తోన్న సిట్..9 నెలల తర్వాత ఆయన్ను అరెస్ట్ చేసింది. ఇక నెక్ట్స్ అరెస్ట్‌కు పెద్ద గ్యాప్ ఉండకపోవచ్చని అంటున్నారు. త్వరలోనే అరెస్ట్ అవుతారని ప్రచారంలో ఉన్న వారిలో ఇద్దరు వైసీపీ అగ్రనేతల వంతు కూడా రావొచ్చంటున్నారు.వైసీపీ అధినేత, ఆయనకు అత్యంత సన్నిహితుడిగా ఉండే వ్యక్తి..ఆ ఇద్దరికి ఉచ్చు బిగించే కార్యక్రమం వేగంగా జరుగుతోందన్న ప్రచారం బయలుదేరింది. అయితే అన్ని ప్రూఫ్స్ ఉన్నాయని..ఇంకా ఆధారాలురాబట్టాల్సిఉందని అంటు న్నారు కూటమి పెద్దలు. త్వరలో మిథున్‌రెడ్డిని కస్టడీకి తీసుకుని విచారించి..ఆ తర్వాత కింగ్‌పిన్‌గా ఆరోపిస్తున్న నేతలకు నోటీసులు ఇస్తారన్న టాక్ నడుస్తోంది. ఏదైనా హైదరాబాద్ శివారులో దొరికిన నగదుతో లిక్కర్ కేసు మరో టర్న్ తీసుకోవడం పక్కా. నెక్ట్స్ సిట్ అడుగులు ఎటువైపు పడతాయో చూడాలి.

# వడివడిగా నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు

ఒంగోలు, జూలై 31, ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో కనిగిరి వరకు ట్రాక్ నిర్మాణం దాదాపు పూర్తయింది. దర్శి రైల్వే స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఏడాదిలోనే ఈ స్టేషన్ మీదుగా రైలు పరుగులు తీయనుంది. ఈ రైలు మార్గం అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుండి తిరుపతి, చెన్నై వెళ్లడం సులువు అవుతుంది. పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల స్వప్నం నెరవేరనుంది.ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన రైల్వే లైన్ నిర్మాణ పనులు మరింత వేగవంతం అయ్యాయి. హైదరాబాద్ వైపు నుంచి ఏపీకి కీలకమైన నడికుడి–శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు ప్రకాశం జిల్లాలో కొనసాగుతున్నాయి. కనిగిరి వరకు ట్రాక్ నిర్మాణ పనులు ప్రస్తుతం ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. అలాగే రైల్వే స్టేషన్‌ల పనులు చేపట్టారు. ఈ మార్గంలో దర్శి రైల్వే స్టేషన్ పనులు దాదాపుగా పూర్తికాగా.. మెయిన్ రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేశారు. లూప్‌లైన్ మూడు ట్రాక్ పనులు కూడా ముగింపులో ఉన్నాయి. ప్రస్తుతం దర్శి రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్‌తో పాటుగా ప్రయాణికులు కూర్చోవడానికి సౌకర్యంగా బల్లలు, తాగునీరు కోసం ఏర్పాట్లు చేసి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారు. అధికారులకు సంబంధించి గెస్ట్ హౌస్, సిగ్నల్ ఆఫీస్ పనులు ముగించారు.దర్శి రైల్వే స్టేషన్ బయట, లోపల లైట్లు ఏర్పాటు చేస్తున్నారు.. స్టేషన్ బయట గ్రీనరీ ఉండేలా చక్కగా మొక్కలు నాటారు. 90శాతం వరకు పనులు పూర్తయ్యాయని.. మిగిలిన పనుల్ని త్వరలోనే పూర్తి చేస్తామంటున్నారు అధికారులు. ఇప్పటికే ప్యాసింజర్ రైలుతో ట్రయల్ రన్ నిర్వహించామని.. ఈ ఏడాదిలో దర్శి రైల్వే స్టేషన్ మీదుగా రైలు పరుగులు తీయడం ఖాయం అంటున్నారు. అయితే ప్రస్తుతం హైదరాబాద్ నుంచి తిరుపతి, చెన్నై వెళ్లాలంటే మూడు రైలు మార్గాలు ఉన్నాయి. ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే కనుక.. హైదరాబాద్ వైపు నుంచి తిరుపతి, చెన్నై వైపు చాలా త్వరగా వెళ్లొచ్చు అంటున్నారు.నడికుడి నుంచి శ్రీకాళహస్తి వరకు 309 కిలోమీటర్లు ఉన్న ఈ రైల్వే లైన్ పనుల్ని ఐదు దశలుగా చేపట్టేందుకు ప్లాన్ చేశారు. ప్రకాశం జిల్లాలో మూడు, నాలుగు దశల్లో ఈ పనులు కొనసాగుతున్నాయి. ఈ ట్రాక్ నిర్మాణం ప్రకాశం జిల్లాలోని పొదిలి సమీపంలో గార్లపేట వరకు (145 కిలోమీటర్లు) వరకు దాదాపుగా పూర్తయ్యింది.. కేవలం 200 మీటర్లు మాత్రమే మిగిలి ఉంది. ప్రస్తుతం కనిగిరి వైపుగా ట్రాక్ నిర్మాణ పనులు వేగవంతం చేశారు. అలాగే పొదిలి, గార్లపేట, కనిగిరి, గౌతువారిపల్లి రైల్వే స్టేషన్ పనులు కూడా ముగింపు దశకు వచ్చాయి.పేరంగుడిపల్లి దగ్గర ఈ రైల్వే లైన్‌కు సంబంధించిన బ్రిడ్జి నిర్మాణం మాత్రం.. నేషనల్ హైవే పనులు పూర్తయ్యాకే చేపడతాము అంటున్నారు. ఇక కనిగిరి నుంచి పామూరు మధ్యలో రైల్వే లైన్ పనుల కోసం టెండర్ల పూర్తి చేశారు.. త్వరలోనే పనులు ప్రారంభించే అవకాశం ఉందంటున్నారు.నడికుడి నుంచి శ్రీకాళహస్తి రైల్వే లైన్ కోసం పశ్చిమ ప్రకాశం జిల్లావాసులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా దర్శి, పొదిలి, కనిగిరి ప్రాంతానికి చెందినవారు ఈ రైల్వే లైన్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత ఏడాదిన్నరగా ఈ రైల్వే లైన్ పనులు వేగవంతం చేశారు.. అలాగే పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తిచేసి పనుల్ని మరింత వేగవంతం చేశారు. అన్ని కుదిరితే ఈ ఏడాది దర్శి, పొదిలి మీదుగా కనిగిరి వరకు రైలు పరుగులు తీయడం ఖాయం అంటున్నారు.

# కియాతో ఎమ్మెల్యే కయ్యం...

అనంతపురం, జూలై 31,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని సార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మంత్రుల్లో మార్పు రావడం లేదు. అందులో తొలిసారి మంత్రులుగా అయిన వారు మరీ పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. మొదటి సారి ఎమ్మెల్యే టిక్కెట్ దక్కించుకుని లక్కుతో కేబినెట్ లో సామాజికవర్గం కోణంలో చోటు దక్కించుకున్న వారి అనుచరులు రెచ్చిపోతున్నారు. చివరకు చంద్రబాబు 2014 నుంచి 2019 వరకూ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెనకబడిన ప్రాంతమైన రాయలసీమకు తెచ్చిన కియా పరిశ్రమపై కూడా బెదిరింపులకు దిగుతున్నారు. చంద్రబాబుకు ఈ విషయం తెలిస్తే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని తెలిసినా లెక్కచేయడం లేదు. కనీసం మంత్రి తన అనుచరులను కూడాకట్టడి చేయలేని పరిస్థితుల్లో ఉన్నారా? అన్నది ఇప్పుడు టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది. మొదటి సారి గెలిచినా... పెనుకొండ నియోజకవర్గం నుంచి సవిత మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు. అయిన వెంటనే లక్కు కలసి వచ్చి చంద్రబాబు కేబినెట్ లో మంత్రి అయ్యారు. ఇటీవల మంత్రి సవితకు అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఫస్ట్ టైమ్ గా ఎన్నికై అదేదో తమ వల్లనే గెలిచామన్న భావనలో భావనతోనే వీరితో పాటు మంత్రి అనుచరులు కూడా రెచ్చిపోతున్నారని విపక్ష నేతలు విమర్శిస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అనచరులు చంద్రబాబు సర్కార్ కు తలనొప్పులు తెచ్చేలా వ్యవహస్తున్నారు. అణిగి మణిగి ఉండాల్సిన అమాత్యురాలు తన అధికారంతో అధికారుల చేత పనులు చేయించుకోవాల్సిన మంత్రి సవిత దురుసు ప్రవర్తన పార్టీకి ఇబ్బంది కరంగా మారింది. పెనుకొండ తహశీల్దార్ శ్రీధర్ ఇచ్చిన బోకేను మంత్రి సవిత విసిరేసిన వీడియో వైరల్ గా మారింది. గతంలో జరిగిన ఈ ఘటనపై చంద్రబాబు హెచ్చరించినా మార్పు రాలేదు కియా అనుబంధ పరిశ్రమలో... తాజాగా అనంతపురం జిల్లా పెనుకొండ సమీపంలో ఉన్న కియా అనుబంధ పరిశ్రమల దగ్గర మంత్రి సవిత అనుచరుల దౌర్జన్యానికి దిగడం కూడా చర్చనీయాంశమైంది. కియాలో చేపట్టే అన్ని కాంట్రాక్టు పనులు తమకే ఇవ్వాలని మంత్రి సవిత అనుచరులు బెదిరింపులకు దిగడం చర్చనీయాంశంగా మారింది. పెనుకొండ నియోజకవర్గం అమ్మవారిపల్లి దగ్గర ఘటన జరిగింది. కియా అనుబంధ పరిశ్రమల సెక్యూరిటీ సిబ్బందిపై దాడికి దిగిన మంత్రి సవిత అనుచరులు చివరకు దానిని కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధుల సెల్ ఫోన్లు లాక్కున్నారు. ఈ దృశ్యాలన్నీ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో టీడీపీ నేతలే పార్టీ కేంద్ర కార్యాలయానికి వీడియోలు పంపినట్లు తెలిసింది. కేబినెట్ లో మార్పులుంటాయని, జాగ్రత్తగా ఉండాలని ఇటీవలమంత్రి వర్గం సమావేశంలో చంద్రబాబు చేసిన హెచ్చరికలు కూడా సీమ తమ్ముళ్లలో పనిచేయడం లేదన్నకామెంట్స్ వినపడుతున్నాయి.

# అమరావతిలో గోపిచంద్ అకాడమి

విజయవాడ, జూలై 31,ఏపీ రాజధాని అమరావతిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని భావిస్తోన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతోంది. అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్ సిటీ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు తన సింగపూర్ పర్యటనలో సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. అక్కడ అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు, చదువుతో పాటుగా క్రీడలలో ఎలా శిక్షణ ఇస్తున్నారనేదీ అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నారు. అమరావతి స్పోర్ట్స్ సిటీలో గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో.. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అలాగే అమరావతిలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీలను ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం ఇటీవల భూములు కూడా కేటాయించింది. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం అమరావతిలో 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఏపీ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు ఏపీలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం స్థలం కేటాయిస్తామని 2016లో అప్పుడు సీఎంగా ఉన్న సమయంలో చంద్రబాబు మాట ఇచ్చారు. అయితే ఆ తర్వాతి ఎన్నికలలో టీడీపీ ఓడిపోవటంతో ఇది వీలు కాలేదు. తాజాగా పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమి కోసం 12 ఎకరాలు కేటాయించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీలోనే పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమిని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అయితే అమరావతిలో గోపీచంద్ అకాడమీ ఏర్పాటు కోసం ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయనే చెప్పాలి. సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారు.అయితే చంద్రబాబు సింగపూర్ పర్యటనలో పుల్లెల గోపీచంద్ కూడా కనిపించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో పాటుగా గోపీచంద్ కూడా సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్‌ను అడిగి స్పోర్ట్స్ స్కూల్‌లో అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.చదువుతో పాటుగా ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణను ఎలా విద్యార్థులకు అందించవచ్చనే దానిపై సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర యువతలో దాగున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోనూ సింగపూర్ స్పోర్ట్స్ మోడల్ ఎలా అనుసరించవచ్చనే దానిపై చర్చించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన ద్వారా ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అండ్ అథ్లెట్ డెవలప్‌మెంట్ గురించి విలువైన సమాచారం అందిందంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.అయితే చంద్రబాబు సింగపూర్ పర్యటనలో బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్ కనిపించడం.. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన నేపథ్యంలో అమరావతిలో త్వరలోనే గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాట్లు మొదలవుతాయనే వార్తలు వస్తున్నాయి

# గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం

అశ్వారావుపేట,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం రేపుతుంది. రాత్రంతా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో తెల్లారేసరికి మూడు రోడ్ల కూడలి మధ్యలో క్షుద్ర పూజలు చేసిన వస్తువులు ప్రత్యక్షమయ్యాయి. వాటిని గమనించిన స్థానికులు హడలిపోతున్నారు. నాగ పంచమి రోజున అతీత శక్తుల కోసం క్షుద్ర పూజలు చేసి ఉంటారని కొంతమంది భావిస్తుంటే, ఎవరి మీద అయినా కక్షతోనో లేక ఆధిపత్యం కోసమో ఈ పూజలు జరిగి ఉండొచ్చని మరికొందరు అనుకుంటున్నారు. ఎటువైపు నుంచిఎవరికి ముప్పు వస్తుందో అని మూఢ నమ్మకాలు ఉన్నవారు భయపడుతుంటే కొందరు యువకులు మూడు రోడ్ల కూడలిలో పెట్టి ఉంచిన క్షుద్ర పూజల వస్తువులను తగలబెట్టేశారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరగటం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. అధికారులు ఇలాంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పించే కళాజాత కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో చైతన్యం కలిగించి ఇలాంటి మూఢనమ్మకాల క్షుద్ర పూజలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# అప్పుడు రెచ్చిపోయారు..

## ఇప్పుడు అనుభవిస్తున్నారు

గుంటూరు, జూలై 31,అధికారం ఉన్నప్పుడు ఎవరూ విర్రవీగ కూడదు. పదవుల కోసమో.. పైవాళ్ల ప్రాపకం కోసమో వీధుల్లో రౌడీల్లాగా వ్యవహరిస్తే ప్రభుత్వం మారిన తర్వాత ఎవరైనా శిక్ష అనుభవించక తప్పదు. ఇందుకు మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ ఒక ఉదాహరణ. వైసీపీ అధికారంలో ఉండగా తురకా కిషోర్ చెలరేగిపోయాడు. పల్నాడు పర్యటనకు వచ్చిన నాటి టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమామహేశ్వరరావు వచ్చినప్పుడు తురకా కిషోర్ వాళ్ల వాహనంపై దాడికి దిగారు. దీంతో మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ గా పదవి లభించింది. నాలుగేళ్లు హ్యాపీనే. తర్వాతే తురకా కిషోర్ కు కష్టాలు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని నెలలుగా జైలులోనే ఉన్నారు. తురకా కిషోర్ మాజీ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ముఖ్య అనుచరుడు. అయితే పిన్నెల్లికి ఓటమి లేదని భావించి తురకా కిషోర్ రెచ్చిపోయాడు. అందులోనూ వైసీపీ అధికారంలో ఉండటంతో తానే ఎమ్మెల్యేకు రైట్ హ్యాండ్ లాగా వ్యవహరించాడు. అంతటితో ఆగలేదు. నియోజకవర్గంలోని అనేక మంది టీడీపీ నేతలను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడు. అప్పుడు హ్యాపీగానే ఉంది. అధికారం ఉన్నప్పుడు ఆల్ ఈజ్ వెల్. కానీ ప్రభుత్వం మారిన వెంటనే ఎమ్మెల్యేగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఓటమి పాలు కావడంతో పాటు పార్టీ కూడా అధికారం కోల్పోవడంతో తురకా కిషోర్ పై వరస కేసులు నమోదవుతున్నాయి. ఎక్కడెక్కడి వారో వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. ఇప్పటికే తురకా కిషోర్ పై పదికి పైగా కేసులు నమోదయ్యాయి.

# సింగపూర్ పైనే ఆశలన్నీ

విజయవాడ, జూలై 31, అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి అమరావతిని ఒక కొలిక్కి తేవాలని చంద్రబాబు భావిస్తున్నారు. దాదాపు ఏడాది పాటు నిధుల కోసం శ్రమించారు. ఆపై కేంద్ర ప్రభుత్వం కూడా సాయం ప్రకటించింది. దీంతో అమరావతికి నిధులు పోగయ్యాయి. ఈ క్రమంలోనే అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోడీతో ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ప్రైవేటు సంస్థలు సైతం సన్నాహాలు ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం నిర్మాణాలు జరిపించేందుకు ముందుకు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వపరంగా రైల్వే, రోడ్డు ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా ప్రారంభం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి పనులు ఇక వేగవంతం అయినట్టే.రాష్ట్ర ప్రభుత్వ పరంగా తీసుకుంటే అమరావతి రాజధాని అనేది ప్రాధాన్యత అంశంగా మారింది. సాధారణ పరిపాలన కొనసాగిస్తూనే అమరావతిని పూర్తి చేయాలన్నది చంద్రబాబుప్లాన్. అదే సమయంలో సంక్షేమ పథకాలను సైతం పారదర్శకంగా అమలు చేసి ప్రజల అభిమానాన్ని పొందాలన్నది ప్రణాళిక. ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలి. అమరావతి రాజధాని ఒక రూపం రావాలి. ప్రజలు దానిని గుర్తించాలి. 2029లో కూటమికి మరోసారి అవకాశం ఇవ్వాలి. చంద్రబాబు దూరంగా ఆలోచన చేస్తోంది అదే. అయితే ప్రతిపక్షాలు మాత్రం వచ్చిన ఏడాదిలోనే అప్పులు పెరిగిపోయాయని ఆరోపిస్తున్నాయి. అభివృద్ధి లేదని చెబుతున్నాయి. కానీ ప్రజల్లో మాత్రం ఆ అభిప్రాయం లేదు. ఎక్కడ వ్యతిరేకత కనిపించడం లేదు. కానీ అసంతృప్తి మాత్రం వ్యక్తమవుతోంది.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అమరావతి ఇక ఆగదు. తాజాగా సింగపూర్ వెళ్లారు చంద్రబాబు. తనతో పాటు ప్రత్యేక బృందాన్ని తీసుకెళ్లారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలన్న ఆలోచనతోనే ఆయన సింగపూర్ పర్యటనకు వెళ్లారు. అయితే పనిలో పనిగా అమరావతి రాజధానికి కూడా సింగపూర్ బృందం సాయం అడగనున్నారు. గతంలో కూడా అమరావతి రాజధాని లో సింగపూర్ ప్రభుత్వం భాగస్వామ్యం అయింది. ఇప్పుడు కూడా అమరావతి రాజధాని నిర్మాణంలో సింగపూర్ ను పాలుపంచుకోవాలని ఆయన కోరే అవకాశం ఉంది. మరోవైపు చంద్రబాబు ఆలోచనలను ఇష్టపడే పారిశ్రామికవేత్తలు ఉన్నారు. ఉన్నత రంగాల్లో ఉన్నవారు ఉన్నారు. వారందరిని గతం మాదిరిగా అమరావతి నిర్మాణం కోసం సాయం చేయాలని అడిగితే మాత్రం తప్పకుండా ముందుకు వస్తారు. అయితే అమరావతి రాజధాని నిర్మాణాన్ని ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని.. పి4 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేదల జీవన ప్రమాణాన్ని పెంచాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. వారికి సాయం చేసేందుకు మాత్రమే బంగారు కుటుంబాలు మార్గదర్శకులు పేరిట ఒక ప్రాజెక్టును రూపొందించారు. పేదలకు సాయం చేసే వీలుగా మార్గదర్శకులు కావాలని మాత్రమే విదేశాల్లో ఉన్న ప్రవాస ఆంధ్రులకు చంద్రబాబు కోరుతున్నారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని కేవలం ప్రభుత్వమే చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. అంటే సమాంతరంగా పాలనలో అభివృద్ధితోపాటు సంక్షేమం కొనసాగించనున్నారు అన్నమాట.

వైరల్ గా మారిన 143 కథ

వైసీపీ పాలన గురించి కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయా? సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు టీమ్‌కి తెలిసిన ఆ విషమేంటి? సింగపూర్ ప్రభుత్వాన్ని మనీ డిమాండ్ చేసిందా? అవుననే అంటున్నాయి టీడీపీ వర్గాలు. ఇంతకీ ఏ విషయంలో తెలుసా? అక్కడికే వచ్చేద్దాం. 2014–19 మధ్యకాలంలో ఏపీ రాజధాని అమరావతికి ఉచితంగా మాస్టర్ ప్లాన్ ఇచ్చింది సింగపూర్ ప్రభుత్వం. అంతేకాదు పెట్టుబడులు పెట్టి పనులు మొదలుపెట్టడానికి ముందుకొచ్చింది. అయితే 2019లో టీడీపీ సర్కార్ పడిపోగానే పావులు కదిపింది అప్పటి వైసీపీ సర్కార్. ఆనాడు వైసీపీ ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వానికి ఓ లెటర్ పంపించింది. అడ్వాన్స్‌గా రూ. 143 కోట్లు ఇస్తే అమరావతి పనులు సాగుతాయన్నది అందులో ప్రధాన పాయింట్. అమరావతి–సింగపూర్ ప్రాజెక్ట్‌లో వైసీపీ డిమాండ్ చేసిన అడ్వాన్స్ ఇవ్వలేకపోవడంతో ఆ ప్రాజెక్టు నిలిపివేసింది. దానికి రకరకాలుగా కారణాలు చెప్పి అమరావతి నిర్మాణాన్ని గడిచిన ఐదేళ్లు ఆపేసింది వైసీపీ ప్రభుత్వం. ప్రస్తుతం సీఎం చంద్రబాబు టీమ్ సింగపూర్‌లో పర్యటిస్తోంది. అమరావతి విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో చంద్రబాబు టీమ్ సమావేశమైంది. ఈ నేపథ్యంలో ఆనాటి విషయాలు తెలిసి ఒక్కసారిగా నేతలు షాకయ్యారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ప్రస్తావించింది టీడీపీ.యూత్ భాషలో 143 అంటే ఐ లవ్ యూ అని.. అదే జగన్ సీక్రెట్ భాషలో అయితే 143 అంటే ఐ లూట్ యూ అంటూ పేర్కొంది. దీని వెనుక ఇంకెన్ని విషయాలు చంద్రబాబు టీమ్‌కి తెలిసిందో తెలీదు.

# కొర్రలు ఈ సమస్యలు ఉన్నవారు తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు..!!



పస్తుత కాలంలో చాలా మంది జీవన శైలిలో మార్పు కనిపిస్తోంది. ఆహార అలవాట్లు మార్చేసి.. ఆరోగ్యం పైన శ్రద్ధ చూపుతున్నారు. మిల్లెట్లకు ప్రాధాన్యత పెరుగుతోంది. చిరు ధాన్యాల్లో దేనికదే ప్రత్యేకత కలిగి ఉంది. అందు కొర్రలు..వీటినే బ్రౌన్ టాప్ మిల్లెట్స్ అని ఆంగ్లంలో పిలుస్తారు. అందు కొర్రలు మనకు అనేక పోషకాలను అందించడంతోపాటు ఆరోగ్య ప్రయోజనాలు లభించేలా చేస్తాయి. అందు కొర్రలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మధుమేహ వ్యాధి గ్రస్తులతో పాటుగా ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ప్రయోజనాలు ఉన్నాయి. మిల్లెట్లు.. కొర్రలతో అనేక ఆరోగ్యకరమై ప్రయోజనాలు ఉన్నాయి. అందుకొర్రలను 100 గ్రాములు తింటే మనకు సుమారుగా 300 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. అందుకొర్రల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఇది జీర్ణక్రియను పెంపొందిస్తుంది. పేగుల్లో మలం కదలికలను నియంత్రిస్తుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. అందుకొర్రలను తినడం వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణ వ్యవస్థ మొత్తం శుభ్రంగా మారుతుంది. అందు కొర్రల్లో గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా చాలా తక్కువ. అందువల్ల అందుకొర్రలను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. డయాబెటిస్ ఉన్నవారు అందుకొర్రలను తీసుకోవటం ద్వారా మేలు జరుగుతుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఖనీలివతీవట ఃఎ ఇక, అందుకొర్రలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. వీటిల్లో ఉండే మెగ్నిషియం, పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరిగేలా చేస్తాయి. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అందు కొర్రల్లో క్యాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నిషియం అధికంగా ఉండడం వల్ల ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి క్యాన్సర్ కణాలు పెరగకుండా చూస్తాయి. క్యాన్సర్ల నుంచి రక్షణను అందిస్తాయి. ఇలా మిల్లెట్లు.. అండకొర్రలను ఆహారంలో భాగం చేసుకుంటే పలు అనారోగ్య సమస్యల నుంచి బయట పడే అవకాశం ఉంటుంది.

# ఒరల్, మాక్సిలోఫేషియల్ సర్జన్ల పరిధిపై తెలంగాణ డెంటల్ కౌన్సిల్ స్పష్టత

ఒరల్, మాక్సిలోఫేషియల్ సర్జన్‌ల (ాఓఈూ) వృత్తి పరిధికి సంబంధించి ప్రజలకు తెలంగాణ డెంటల్ కౌన్సిల్ అవగాహన కల్పిస్తోంది. ఫేషియల్ సౌందర్య ప్రక్రియలు, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయటానికి ఓరల్,మాక్సిలోఫేషియల్ సర్జన్‌లకు అర్హత ఉంటుందని కౌన్సిల్ స్పష్టం చేస్తోంది. మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీ (ఎండీఎస్) కోర్సు రెగ్యులేషన్స్ (3వ సవరణ)కు డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా  చేసిన సవరణల ఆధారంగా తెలంగాణ డెంటల్ కౌన్సిల్ ఈ విషయాన్ని ధ్రువీకరిస్తోంది. డీసీఐ చేసిన సవరణలను నోటిఫికేషన్ నం. ఆఇ-87(3)-2019 ద్వారా 2019 ఆగస్టు 26 న భారతదేశ గెజిట్‌లో ప్రచురించడం జరిగింది. డీసీఐ నిబంధనల ప్రకారం, ఓరల్-మాక్సిలోఫేషియల్ సర్జన్లు అనేక రకాలైన ప్రక్రియలను నిర్వహించడానికి శిక్షణ పొందుతారు. వీటిలో: -మైనర్ ఓరల్ సర్జరీలు. -సాఫ్ట్ టిష్యూ గాయాలు, పగుళ్లు, తుపాకీ గాయాలు, యుద్ధ గాయాలు, తల, మెడ ప్రాంతంలోని క్యాన్సర్‌లకు చేసే శస్త్రచికిత్సలు. -క్రానియోఫేషియల్ సర్జరీ. -దవడలు, ముఖంలో సౌందర్య లోపాలను శస్త్రచికిత్స ద్వారా సరిచేయడం. -చర్మపు గ్రాఫ్ట్ హార్వెస్టింగ్. -నడుం, పక్కటెముక, పుర్రె, దిగువ కాలు ఎముక గ్రాఫ్ట్ హార్వెస్టింగ్ సర్జరీలు. -దవడ కీలు సర్జరీ. -ముక్కు రూపాన్ని, లోపాలను సరిచేసే సర్జరీలు. -పుర్రె బేస్ సర్జరీలు: కొవిడ్19 మహమ్మారి వ్యాపించిన సమయంలో బ్లాక్ ఫంగస్ (మ్యూకోర్మైకోసిస్) ఇన్ఫెక్షన్లను తొలగించి ప్రాణాలను రక్షించడంలో మాక్సిలోఫేషియల్ సర్జన్లు కీలక పాత్ర పోషించారు. -మాక్సిలోఫేషియల్ ప్రాంతంలో న్యూరాలజికల్ సమస్యలు. -ట్రాకియోస్టోమీలు నిర్వహించడం. -గాయాల లేజర్ సర్జరీ, క్రయోసర్జరీ. -సౌందర్య ముఖ శస్త్రచికిత్స : ముఖ చర్మం, అంతర్లీన ముఖ కండరాలు, ఎముక, కనురెప్పలు, బాహ్య చెవికి సంబంధించిన చికిత్సలు. మొటిమల మచ్చలు, ఫేస్‌లిఫ్ట్, బ్లెఫారోప్లాస్టీ, ఓటోప్లాస్టీ, ఫేషియల్ బోన్ రీకాంటౌరింగ్ మొదలైన వాటికి చేసే శస్త్రచికిత్సలు. ంశ్రీబనీ ఖీవజీట "గుండెపోటు రావటానికి ముందు ఆడ,మగవారి ముఖంలో ఈ మార్పులు" అలాగే సౌందర్య, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రక్రియల కోసం ఓఎంఎఫ్ఎస్ నిపుణుల అర్హతను ధృవీకరిస్తూ డీసీఐ కూడా పలు నోటిఫికేషన్లు జారీ చేసింది. అర్హత కలిగిన ఓరల్, మాక్సిలోఫేషియల్ సర్జన్లు క్రానియోమాక్సిలోఫేషియల్ ప్రాంతంలో సౌందర్య శస్త్రచికిత్సా విధానాలను నిర్వహించగలరని ధృవీకరించింది."హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్"ను ఎండీఎస్-ఓరల్ మాక్సిలోఫేషియల్ సర్జరీ పాఠ్యాంశాలలో భాగంగా చేర్చాలని బెంగళూరులోని రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు సూచించింది. ఓఎంఎఫ్ఎస్ ప్రాక్టీషనర్లు సౌందర్య, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రక్రియలను చేపట్టడానికి మార్గదర్శకాలను జారీ చేసింది. వారి అర్హతలు, సామర్థ్యాలను పునరుద్ఘాటించింది. ఈ నేపథ్యంలో డీసీఐ ప్రమాణాల ప్రకారం శిక్షణ పొందిన, సరిగ్గా నమోదు చేసుకున్న ఓరల్, మాక్సిలోఫేషియల్ సర్జన్లు ముఖ సౌందర్య ప్రక్రియలు, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను నిర్వహించడానికి పూర్తిగా అర్హులని తెలంగాణ డెంటల్ కౌన్సిల్ ధ్రువీకరిస్తుంది. ఈ విషయానికి సంబంధించి డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేదా సంబంధిత రాష్ట్ర డెంటల్ కౌన్సిల్స్ మినహా మరే ఇతర సంస్థలు, కౌన్సిల్‌లు లేదా సంస్థల నుండి వచ్చే ప్రకటనలు చూసి ప్రజలు తప్పుదోవ పట్టవద్దని తెలంగాణ డెంటల్ కౌన్సిల్ సూచిస్తోంది. తెలంగాణ డెంటల్ కౌన్సిల్ గురించి: తెలంగాణ డెంటల్ కౌన్సిల్ అనేది డెంటిస్ట్స్ చట్టం, 1948 ప్రకారం స్థాపించబడిన ఒక చట్టబద్ధమైన అథారిటీ. తెలంగాణ రాష్ట్రంలో దంత వైద్య నిపుణుల నియంత్రణకు ఇది బాధ్యత వహిస్తుంది.





# రాత్రిళ్ళు సరిగ్గా నిద్రపోకుంటే ఈ రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే!

నిద్రలేమి.. ఇప్పుడు చాలామంది ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య. ప్రతీ ఒక్కరూ ప్రతీరోజూ రాత్రి కనీసం ఏడు గంటల నుండి ఎనిమిది గంటల పాటు అయినా నిద్ర పోవాలి. అయితే నిద్ర లేకపోవటం కారణంగా అనేక ఇతర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా జీవన శైలి వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. నిద్రలేమి సమస్య దైనందిన జీవితంపై చాలా తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. నిద్రలేమితో జీవనశైలి వ్యాధులు ఎవరైతే నిద్రలేమి సమస్యతో బాధ పడుతున్నారో వారు మధుమేహం, రక్తపోటు వంటి ఇతర అనారోగ్య సమస్యలను ప్రమాదాన్ని కలిగి ఉ ంటారు. నిద్రలేమి కారణంగా శరీరంలో ఇన్సులిన్ నియంత్రణా సామర్థ్యం ప్రభావితం అవుతుంది. ఇది మధుమేహానికి దారి తీస్తుంది. ఇది రక్తపోటును కూడా పెంచుతుంది. ఈ అధ్యయనం ప్రకారం 30% భారతీయులలో పెద్దవారు నిద్ర రుగ్మతలతో బాధపడుతున్నారు. ఇవి వారిలో ఈ ఆరోగ్య సమస్యలను మరింత తీవ్రతరం చేస్తాయని చెప్తున్నారు.



ఈ కారణాలతోనే నిద్రలేమి నిద్రలేమి సాధారణంగా ఒత్తిడి, విపరీతమైన పని గంటలు మరియు అధిక స్క్రీన్ సమయం వలన కూడా కలుగుతుంది. ఈ అంశాలు శరీరంలోని సహజ నిద్ర చక్రాన్ని భంగం చేస్తాయి. నిద్రలేమి కారణంగా దైనందిన జీవితం ప్రభావితం అవుతుంది. ప్రొడక్టివిటీ తగ్గుతుంది. అందుకే నిద్రలేమి సమస్యను అధిగమించటం కోసం నిద్రకు ముందు స్క్రీన్ సమయం తగ్గించుకోవాలి. అలాగే జీవితంలో ఒత్తిడిని, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను చేసుకోవాలి. నిద్రలేమి తగ్గించుకోటానికి ఇలా చెయ్యండి ప్రతి రాత్రి ప్రతీ ఒక్కరూ ఏడు నుండి ఎనిమిది గంటల పాటు నిద్ర పోయేలా ప్లాన్ చేసుకోవాలి. నిద్ర పోయే ముందు కాసేపు మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు మెడిటేషన్ వంటిది చేస్తే ఇంకా మంచిది. సాధారణ వ్యాయామం మరియు సమతుల్య ఆహారం కూడా ఒత్తిడిని నిర్వహించడంలో, నిద్రను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిద్రలేమి కారణంగా వచ్చే జీవనశైలి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి దోహదం చేస్తుంది. నిద్రలేమి సమస్యను పరిష్కరించకుంటే ప్రమాదంలో ఆరోగ్యం ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా నిద్రకు చాలా ముఖ్యమైన స్థానం ఉంది. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. నిద్రలేమి కారణాలను అర్థం చేసుకోవడంతో పాటు, నిద్రలేమి సమస్యలను పరిష్కరించటం ద్వారా వ్యక్తులు మెరుగైన జీవన విధానం వైపు అడుగులు వేస్తారు. లేదంటే నిద్రలేమి సమస్య జీవితంలో భయంకరమైన జీవనశైలి వ్యాధులకు కారణంగా మారుతుంది. మన ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తుంది.

# గుండెపోటు రావటానికి ముందు ఆడ,మగవారి ముఖంలో ఈ మార్పులు



గుండె పోటు సమస్య ఇప్పుడు అత్యంత తీవ్రమైన సమస్యగా మారుతుంది. గుండెపోటు బారిన పడి చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే ఈ సమస్య రావడానికి ముందు కొన్ని లక్షణాలను చూపిస్తుంది. గుండెపోటును గుర్తించడం సమయానికి వైద్య జోక్యానికి కీలకం కావచ్చు. గుండెపోటుకు ఛాతి నొప్పి సాధారణ లక్షణం అయినప్పటికీ, మరికొన్ని సంకేతాలు కూడా గుండెపోటుకు కారణం కావచ్చు. పురుషులలో గుండెపోటుకు ముందు ముఖంలో కనిపించే సంకేతాలు పురుషులు మరియు మహిళలు ఇద్దరూ గుండెపోటు సమయంలో కొన్ని ముఖ సంకేతాలను కలిగి ఉంటారు. ఈ సూచనలను అర్థం చేసుకోవడం ద్వారా త్వరితగతిన వైద్య సహాయం పొందడంలో ఇది దోహదం చేస్తుంది. పురుషులలో గుండెపోటుకు ముందు ముఖ సంకేతాలు కొన్ని గుండెపోటును గుర్తించటంలో దోహదం చేస్తాయి. పురుషుల ముఖం అలసిపోయినట్టు శారీరక శ్రమ ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తుంది. ముఖంలో ఈ లక్షణాలు ఉంటే గుండెపోటు రావటం ఖాయం ముఖంపై చెమట పట్టడం కనిపిస్తుంది. ఈ అకస్మాత్తుగా వచ్చే చెమట గుండెపోటుకు సంకేతంగా చెప్పవచ్చు. పసుపు లేదా బూడిద రంగు రంగుతో ముఖం పాలిపోయినట్లుగా ఉండవచ్చు. కొంతమంది పురుషులు కళ్ల చుట్టూ లేదా పెదవుల చుట్టూ వాపు గమనించవచ్చు. ఇది గుండె సమస్యను సూచించవచ్చు. మహిళలలో గుండెపోటు ముందు ముఖంలో ఈ లక్షణాలు మహిళలు పురుషులతో పోలిస్తే భిన్నమైన ముఖ లక్షణాలను కలిగి ఉంటారు. వారు మెడ లేదా భుజాల నుండి వ్యాపించే దవడ నొప్పిని కలిగి ఉంటారు. ఈ అసౌకర్యం తరచుగా దంత సమస్యలుగా కూడా కనిపించవచ్చు కానీ దవడ నుండి తీవ్రంగా మారుతుంది. మహిళలు కళ్ల చుట్టూ లేదా చెంపల చుట్టూ వాపు కలిగి ఉండవచ్చు. మహిళలలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మలబద్ధకం, తలనొప్పి వంటి సంకేతాలు గుండెపోటుకు లక్షణాలుగా చెప్పవచ్చు. ఈ లక్షణాలు ముఖంలో కనిపిస్తే జాగ్రత్త ఇవి మాత్రమే కాక వీపు, మెడ, దవడ, కడుపులో నొప్పి వంటి లక్షణాలు, కళ్ళు, ముఖం, కాళ్ళు వాపు, తల తిరగడం వంటి లక్షణాలు కూడా గుండెపోటు ముందు కనిపించే లక్షణాలుగా చెప్పవచ్చు. ఈ లక్షణాలు గనుక ఉంటే ప్రారంభ హెచ్చరికలు గా గుర్తించి జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది.

# ఒంటరితనం కోరుకుంటున్న మహిళలు ..ఎందుకో తెలుసా..?

గతంలో వివాహం, కుటుంబం లేకుండా జీవితాన్ని ఊహించుక డం కూడా కష్టం. కానీ ఆధునిక సమాజంలో, ముఖ్యంగా మహిళల్లో, ఈ ఆలోచనలో గణనీయమైన మార్పు వస్తోంది. ప్రస్తుత కాలంలో చాలా మంది మహిళలు వైవాహిక బంధం కంటే ఒంటరి జీవితమే మేలు అని భావిస్తున్నారు. ఈ ట్రెండ్ రోజురోజుకు పెరుగుతోంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా, నేటి మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఉ ంటున్నారు. వారి కెరీర్‌కు ప్రాధాన్యత ఇస్తూ, తమ కలలను సాకారం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వివాహం అనేది తమ స్వేచ్ఛకు, వ్యక్తిగత ఎదుగుదలకు అడ్డుగా మారవచ్చని వారు భావిస్తున్నారు. '



అంతేకాకుండా, వివాహ సంబంధాలలో ఎదురయ్యే ఒత్తిళ్లు, సర్దుబాట్లు, గొడవలు చాలా మందికి అలసటను కలిగిస్తున్నాయి. అత్తమామల సమస్యలు, నిరంతరం అంచనాలతో కూడిన జీవితం, గృహ హింస వంటివి వివాహంపై వారి నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఒంటరిగా ఉండటం వల్ల తమ ఇష్టానుసారం జీవించవచ్చని, తమ సమయాన్ని, శక్తిని తమ కోసం ఉపయోగించుకోవచ్చని వారు నమ్ముతున్నారు. సామాజిక నిబంధనలు మారుతున్న ఈ కాలంలో, ఒంటరి మహిళలపై గతంలో ఉన్న ఒత్తిడి తగ్గింది. సంతోషంగా, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి వివాహం తప్పనిసరి కాదనే భావన బలపడుతోంది.



# సినిమా



## హరిహరవీరమల్లులో కొన్ని సీన్ల తొలగింపు



దాదాపు అయిదేళ్ల చిత్రీకరణ తర్వాత.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన.. 'హరిహర వీరమల్లు' భారీ అంచనాల మధ్య ఈనెల 24న థియేటర్లలో విడుదలైంది. ఈ పాన్ఇండియా మూవీ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.75 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు సరిగా లేవని సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న ఆ చిత్ర బృందం అలాంటి కొన్ని సీన్లను సినిమాలోంచి తొలగించింది. హీరో, అతడి అనుచరులు కొండ అంచున గుర్రాలపై స్వారీ చేసే సీన్‌ను కుదించారు. అలాగే జెండా సన్నివేశాన్ని పూర్తిగా తొలగించారు. పవన్ బాణాలు సంధించే యాక్షన్ సీన్‌లో చిన్నచిన్న మార్పులు చేశారు. క్లైమాక్స్ నిడివి కూడా బాగా తగ్గింది. ఇలా మొత్తంగా 10 నుంచి 15 నిముషాల ఫుటేజీని సినిమా నుంచి తొలగించారు. ప్రస్తుతం థియేటర్లలో ఈ సవరించిన వెర్షనే ప్రదర్శితమవుతోంది. అయితే ఈ సన్నివేశాల తొలగింపు గురించి చిత్రబృందం ఎలాంటి ప్రకటనా చేయలేదు.

## అప్పుడే ఓటిటిలోకి వీరమల్లు

### 21 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారం

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్సడ్ టాక్‌తో ఫర్వాలేదని అనిపించుకుంటోంది. మూడేండ్ల తర్వాత పవన్ నటించిన చిత్రం అవడం, హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ కావడం ఈ సినిమాకు మంచి హైప్ తీసుకు వచ్చాయి. అదీగాక ఎన్నడు లేనిది పవన్ కల్యాణ్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఓ రేంజ్‌లో ప్రమోషన్స్ చేయడం ఈ సినిమాకు బాగా కలిసి వచ్చి అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. అయితే.. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది.ఇప్పుడీ చిత్రం ఆగష్టు 21 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్‌కు రానుంది.17వ శతాబ్దంలో నడిచే కథగా రూపొందిన ఈ చిత్రంలో కృష్ణా తీరంలో లభించిన కోహినూర్ వజ్రం అనేక రాజుల చేతులు మారి మొగలుల చెంతకు చేరుతుంది. అదే సమయంలో దొంగతనాలు చేస్తూ నాటి బ్రిటీష్ వాళ్లకు, పాలెగాళ్లకు సింహస్వప్నంలా మారతాడు వీరమల్లు. ఓ చోరీ విషయంలో నాటి కుతుబ్ షాహీ సైనికులకు చిక్కుతాడు. అయితే.. దక్కన్ ఆత్మ గౌరవానికి చిహ్నమైన కోహినూర్ వజ్రాన్ని మొగలుల వద్ద నుంచి తీసుకు వస్తే అడిగింది ఇస్తా, చేస్తా అని ఆ రాజు మాట ఇవ్వడంతో ఢిల్లీ ప్రయాణం స్టార్ట్ చేస్తాడు. ఈక్రమంలో వీరమల్లుకు ఎదురైన ఘటనలు, అదే సమయంలో హిందువులపై జరుగుతున్న దాడుల




విషయంలో ఏం చేశాడు, అసలు వీరమల్లు ఎవరు, అతని వెనక దాగి ఉన్న రహస్యం ఏంటి, చివరకు ఔరంగజేబుకు ఎదురు పడ్డాడా లేదా అనే పాయింట్ సినిమా సాగుతుంది. ముఖ్యంగా కీరవాణి సంగీతం ఈ సినిమాకు సెకండ్ హీరో అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినిమా చూస్తున్నంత సేపు ఎక్కడా బోర్ కొట్టనప్పటికీ అసలు మ్యాటర్‌కు వెళ్ళక పోవడమే కాస్త నిరూత్సాహ పరుస్తుంది.

## విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

### సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?




మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్ సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ– త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు– విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య – బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షప రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ– ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.




## అమెజాన్‌లో 8 నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్

సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు– తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు– అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.







## మాస్ ఎమోషనల్ డ్రామాగా పెద్ది

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరి చిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం. చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ– అంటున్నారు. పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్




రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇటీవల రామ్ చరణ్ జిమ్ లుక్ ఒకటి వైరల్ కాగా, అది చూసిన ఫ్యాన్స్ పిచ్చెక్కిపోయారు. అచ్చం హాలీవుడ్ హీరోలా ఉన్నాడంటూ కామెంట్స్ చేశారు.



# సాయిబాబ ఆలయంలో తులసీదాస జయంతి వేడుకలు

తిరుపతి(విజయసారథి):తిరుపతి తిరుచానూరు రోడ్డు, శ్రీనివాస పురములోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయము నందు గురువారం శ్రీ గోస్వామి తులసీదాసు జయంతి సందర్భంగా 12 గంటలు పాటు జరిగే శ్రీ హనుమాన్ చాలీసా సామూహిక అఖండ పారాయణం భక్తులు, పారాయణ బృందాల సహకారంతో ఘనంగా జరిపినట్లు సాయి మందిర్ ఆలయ వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఏఎస్పి గంగరాజు, పారాయణ బృంద నిర్వాహకులు జూపుడి చిరంజివి రావు, రాజారెడ్డి, చెంగళ్ రాయల్ తెలిపారు. పార్వతీ పరమేశ్వరుల ప్రేరణతో శ్రీ రామచరిత మానస్ రచించిన శ్రీ తులసిదాసు గారు సుందరకాండతో సమానమైన ఫలితములనిచ్చు శ్రీ హనుమాన్ చాలీసాను శ్రీ హనుమాన్ స్వామిని ప్రత్యక్షంగా కీర్తించారని వారు తెలిపారు. అఖండ పారాయణలో సౌందర్యలహరి, సేవా కుటుంభము, గోవిందుడు అందరివాడే, సర్వస్తోత్రనిధి, శ్రీవారి సేవా గ్రూప్, అలిపిరి పాదాలు బృంద గ్రూపులు పాల్గొనగా, హనుమాన్ చాలీసా మహిళా మండలి, హనుమత్సేవా సమితి వాళ్ళు సహాయ సహకారాలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఫ్రూట్స్ మార్కెట్ వద్ద అన్నా క్యాంటీన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

## భోజనం రుచి, నిర్వాహకుల తీరు, ఇతర పరిస్థితులపై ఆరా



విశాఖపట్నం(విజయసార థి):వన్ టౌన్ పరిధి పోర్టు జింఖానా రోడ్డులోని ఫ్రూట్స్ మార్కెట్ వద్దనున్న అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ గురువారం సందర్శించారు. మధ్యాహ్నం భోజనం సమయానికి వెళ్ళిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. భోజనం చేస్తున్న యువకులు, వృద్ధులతో మాట్లాడి భోజన రుచి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం కలెక్టర్ అన్నా క్యాంటీన్ పరిసరాలను పరిశీలించారు. చేతులు కడిగే బేసిన్లు, తాగునీటి వసతి, టికెట్ కౌంటర్ల వద్ద క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రోజూ సమయపాలన పాటిస్తూ.. వేడివేడిగా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఈ సందర్భంగా నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు.

# డి.ఎస్.డి.ఓ.గా వెంకటేశ్వర రావు బాధ్యతల స్వీకరణ



విశాఖపట్నం(విజయసారథి):జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిగా ఎస్ వెంకటేశ్వర రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు.బదిలీపై విజయనగరం నుండి ఇక్కడకు విచ్చేసిన జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వర రావు గురువారం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ శ్రీ ఎం ఎన్ హరేందిర ప్రసాద్ గారిని వారి చాంబర్లో కలవడం జరిగింది. వెంకటేశ్వరరావు గతంలో విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లా క్రీడా అధికారిగా విధులు నిర్వహిస్తూ ఇటీవలే బదిలీపై విశాఖపట్నం విచ్చేశారు. ఇక్కడ పనిచేసిన శ్రీమతి ఆర్ జూన్ గెలియాట్ ను ఆంధ్రప్రదేశ్ క్రీడ ప్రాధికార సంస్థకు విజయవాడ పదోన్నతి మీద స్పోర్ట్స్ ఆఫీసర్గా బదిలీ చేశారు. బదిలీ పై వెళ్తున్న జాన్ గెలియట్ వీరితోపాటు జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ శిక్షకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రాలయం శ్రీమఠానికి రూ.లక్ష విరాళం

మంత్రాలయం(విజయసారథి):శ్రీరాఘవేంద్ర స్వామి మఠానికి గురువారం రూ.లక్ష విరాళం వచ్చిందని మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు. శ్రీమఠంలో నిర్వహించే దైనిక సంపూర్ణ సేవ కోసం బెంగళూరుకు చెందిన రాఘవేంద్ర ఈ విరాళం అందించారని పేర్కొన్నారు. దాతకు శ్రీమఠం అధికారులు ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీ ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.



# ఆముదాలవలస నియోజకవర్గ పాస్టర్స్ మరియు నాయకుల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ఆముదాల వలస(విజయసారథి):ఆముదలవలస మండలం గాజుల కొలివలస రోడ్డు నందు బేతేలు ప్రార్థన మందిరం నందు శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ పాస్టర్స్, లీడర్స్ అసోసియేషన్ ఫౌండర్ డివిడివి కుమార్ బోసు బాబు రాష్ట్ర టిడిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పాక కృపనందం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం నియోజకవర్గ పాస్టర్స్ లీడర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది అధ్యక్షులుగా సామ్యూల్ అరు అరు అరుణ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ప్రత్తిపాటి ప్రసాద్ కోశాధికారిగా గౌరవ అధ్యక్షులు సిహెచ్ ప్రభుదాస్ ఎద సామ్యూల్ జాన్, ఉపాధ్యక్షులుగా రాయి సూర్యనారాయణ, నాగేశ్వరావు, సహాయ కార్యదర్శులుగా ఎస్ సుభాకర్ , కోశాధికారిగా



జాన్ పీటర్ బూర్జ మండలం ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా క్రిస్టఫర్, మత్తయి జోసెఫ్, కెవి రెడ్డి, వెల్ఫేర్ కోఆర్డినేటర్ సిహెచ్ కృష్ణారావు, ప్రేయర్ కోఆర్డినేటర్ గా ఈ జోసెఫ్ ,గాస్పల్ కోఆర్డినేటర్ గా బ్రదర్ ఆ షేర్ కుమార్ మీడియ కన్వీనర్ గా అహరోన్ రాజ్ ,,నోడల్ కన్వీనర్ గా బిషప్ రాజ్ కుమార్, లీగల్ కన్వీనర్ గా అడ్వకేట్ జీవన్ కుమార్ ఆమదలవలస మున్సిపాలిటీ మండల జి. కృపవరం గౌరవ అధ్యక్షుడు,, అధ్యక్షులు జీడి పాల్, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్ పట్నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అనంతరము సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్క సేవకులకు పాస్టర్లకి సంఘ పెద్దలకి వారి వారి ప్రాంతాల్లో ఉన్న సమస్యల పైన దృష్టి పెట్టి సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు పెద్ద ఎత్తున నాలుగు మండలాల నుండి మున్సిపాలిటీ నుండి పాస్టర్స్ క్రిస్టియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 12 బిజేపి కార్యక్రమాలను జయప్రదం చేయండి

## బిజేపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ పిలుపు



తిరుపతి(విజయసారథి):తిరుపతి నగరంలో ఆగస్టు 12వ తేది బిజేపి రాష్ట్ర నూతన అధ్యక్షులు మాధవ్ మొదటిసారిగా పాల్గొంట్టున్న బిజేపి కార్యక్రమాలను జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కోరారు. తిరుపతి నగరంలోని రాఘవేంద్ర నగర్లో నూతనంగా పునః ప్రారంభించిన తిరుపతి జిల్లా బిజేపి కార్యాలయాన్ని గురువారం టిటిడి పాలకమండలి సభ్యులు, బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి, బిజేపి నాయకులు కోలా ఆనంద్ తదితరులతో కలిసి బిజేపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు12వ తేది తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో జరిగే బిజేపి "సారధ్యం" సమావేశానికి అందరూ పాల్గొనాలన్నారు. బిజేపి పార్టీ బలోపేతానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సమావేశంలో బిజేపి శ్రేణులను, నగరంలోని పెద్దలను కలుస్తారని, అదేవిధంగా ఆరోజు వాహనాల ర్యాలిగా కాకుండా పాదయాత్రగా విచ్చేసి కచ్చపి ఆడిటోరియంలో జరిగే సమావేశానికి బిజేపి శ్రేణులతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆగస్టు 12 జరిగే కార్యక్రమాల పోస్టర్ ను బిజేపి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు మునిసుబ్రమణ్యం, పొనగంటి భాస్కర్, నవీన్ కుమార్ రెడ్డి, భాలాజి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2 న అన్నదాత సుఖీభవ

## రైతుల ఖాతాల్లో నేరుగా జమ

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం(విజయసారథి):ఆగస్టు 2వ తేదీ జిల్లా లో అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి అన్నదాత సుఖీభవ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తో కలిసి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ విసి కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, అగ్రికల్చరల్ అధికారి అప్పలస్వామి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులతో



మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 2వ తేదీ న అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభించడానికి అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పండగ వాతావరణం లో నిర్వహించాలని, రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయాల నుండి అన్నదాత సుఖీభవ లబ్ధిదారులను ఎంపిక చేసి వారితో సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు.

# ఆగస్టు 15 నాటికి బంగారు కుటుంబాలను మార్గదర్శి లతో నూరు శాతం అనుసంధానం చేస్తాం

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

విశాఖపట్నం(విజయసారథి): ఆగస్టు 15 నాటికి బంగారు కుటుంబాలను మార్గదర్శి లతో నూరు శాతం మ్యాపింగ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. గురువారం సాయంత్రం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్నదాత సుఖీభవ, స్వర్ణాంధ్ర ఖ4 ఫౌండేషన్ మరియు నీటి వనరుల మరమ్మత్తులు, పునరుద్ధరణ ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటిపి ద్వారా బంగారు కుటుంబాలకు మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలను దత్తత చేసుకునే విషయంలో ఎవరినీ వత్తిడి చేయవద్దని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వాలన్నారు. ఆగస్టు 15 కల్లా నిర్ణీత లక్ష్యాలను సాధించాలన్నారు.

# ఆగస్టు 1 వ తేది నుంచి 7 వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు.

తిరుపతి(విజయసారథి):తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1వ తేది నుంచి 7 వ తేది వరకు జిల్లా స్థాయిలో ప్రాజెక్టు మరియు అంగన్వాడి స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి వసంత బాయి తెలిపారు. తల్లిపాల వారోత్సవం ప్రాధాన్యత : శిశువుల ఆరోగ్యం మరియు అభివృద్ధికి తల్లి పాలివ్వడం కీలకం మరియు తల్లులకు కూడా గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. శిశువులకు ఆరోగ్య ప్రయోజనాలు సరైన పోషణ: శిశువుల ఆరోగ్యకరమైన పెరుగుదల మరియు అభివృద్ధికి అవసరమైన పోషకాల యొక్క సరైన సమతుల్యతను తల్లి పాలు అందిస్తాయి. దీనిలో ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు మరియు ఖనిజాలు శిశువులకు సరిగ్గా సరిపోయే నిష్పత్తిలో ఉంటాయి. రోగనిరోధక వ్యవస్థ మద్దతు: తల్లి పాలలో యాంటీబాడీలు మరియు రోగనిరోధక శక్తిని పెంచే కారకాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి శిశువులను అంటువ్యాధులు మరియు వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి. శ్వాసకోశ అంటువ్యాధులు, జీర్ణశయాంతర అంటువ్యాధులు మరియు ఆకస్మిక శిశు మరణ సిండ్రోమ్ (ఎస్ఐడిఎస్) యొక్క తక్కువ ప్రమాదం తల్లి బిడ్డ కు పాలు ఇవ్వడం లో ఉంది.

# హజ్ యాత్రకు పొడిగించిన గడువును యాత్రికులు సద్వినియోగం చేసుకోండి

## రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్

## ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు గడువు పెంపు



కర్నూలు(విజయసారథి):ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇక హజ్ యాత్రకు వెళ్లాలనుకునేవారు విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్‌కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందజేస్తుందని గుర్తు చేశారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.

# టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడికి ఆహ్వానం



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సీతారామిరెడ్డి గురువారం వచ్చారు. వారికి పీఆర్ఓ ఐపీ నరసింహమూర్తి ఘన స్వాగతం పలికారు. మంచాలమ్మ దేవిని, గురు రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ఆగస్టు 8 నుంచి 14 వరకు జరగనున్న రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలకు రావాలని పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీ ఆహ్వాన పత్రికను ఇచ్చి ఆహ్వానించారు.

# రైతులకు అందుబాటులో ఉంటా: సొసైటీ ఛైర్మన్

## డైరెక్టర్లుగా డిసి తిమ్మప్ప, చాపల నాగేష్ ప్రమాణ శ్రీకారం

మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం మండలంలోని రైతులందరికీ అందుబాటులో ఉంటానని మాంచాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్ రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం సొసైటీ సంఘం అధ్యక్షుడిగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. రైతులకు అందుబాటులో ఉండి, వ్యవసాయ రుణాలుమంజూరులో, రాయితీ ఎరువుల విషయంలో అందరికీ న్యాయం చేకూరేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప(విజయసారథి):రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఆగస్టు 1 తేదీన జమ్మలమడుగు మండల పర్యటన ఖరారైందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు ముఖ్యమంత్రి ఒక్కరోజు పర్యటన వివరాలను తెలియజేశారు.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా గూడెం చెరువు గ్రామంలో లబ్దిదారు గృహానికి వెళ్ళి పింఛన్ల పంపిణీ, ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో స్థానిక నేతలతో భేటీ అవుతారు. అనంతరం గండికోటలో పలు అభివృధి, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.షెడ్యూల్: శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి విజయవాడ ఎయిర్పోర్ట్ కు 10:55 గంటలకు చేరుకొని, అక్కడి నుండి 11.00గం లకు ప్రత్యేక విమానంలో బయలుదేరి కడప విమానాశ్రయానికి 11.45 గంటలకు చేరుకుంటారు. 11.55గం లకు హెలిక్యాప్టరులో బయల్దేరి.. మధ్యాహ్నం 12.15 కు జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోనీ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. ఆయనకు అక్కడ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, స్వాగతం పలికిన తర్వాత అక్కడి నుంచి రోడ్డు మార్గాన 12.25గం లకు గూడెంచెరువుకు చేరుకుంటారు. 12.45 వరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిస్తారు. 12.50గం లకు గూడెంచెరువులోని ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. 2 గంటల వరకు ఆకార్యక్రమంలో పాల్గొంటారు. 2 నుంచి 2.30వరకు విశ్రాంతి తీసుకుంటారు. 2.30కిబయల్దేరి 2.35కు నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాల్ చేరుకొని 3.35 వరకు అక్కడి స్థానిక కేడర్ నేతలతో సమావేశం అవుతారు. అనంతరం తిరిగి జమ్మలమడుగు హెలిపాడ్ వద్దకు 3.40 కి చేరుకొని అక్కడి నుండి 3.45కు హెలిక్యాప్టరులో బయల్దేరి 3.55 గంటలకు గండికోట హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. 4 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 4.05 గంటలకి గండికోట వద్దకు చేరుకుంటాను. అక్కడ ఓబెరాయ్ హోటల్, జార్జ్ వ్యూ పాయింట్, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం సాయంత్రం 4:35 గంటల నుండి 5:25 గంటల వరకు జెకె రిసార్ట్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన స్టేక్ హోల్డర్స్, ప్రాజెక్టు డెవలపర్లతో సమావేశం నిర్వహిస్తారు. 5.30 గంటలకు గండికోటలో బయల్దేరి 5.50కి కడప విమానాశ్రయం చేరుకుంటారు. 6 గంటలకు కడప నుంచి బయలుదేరి 6:40కి గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకునీ.. రాత్రి 7.10 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# పదవి విరమణ పొందిన జగ్గంపేట డిప్యూటీ ఎంపీడీవో కి ఘనంగా సన్మానం



జగ్గంపేట(విజయసారధి):కాకినాడ జిల్లా జగ్గంపేట డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తూ గురువారం పదవి విరమణ పొందిన మేడవరపు సూర్య భాస్కర్ రావు, నాగసుజాత దంపతులను తోటిఉద్యోగులు, బంధువులుఘనంగా సన్మానించారు. పదవి విరమణ పొందిన భాస్కర్ రావు 1981 సంవత్సరంలో బిక్కవోలు మండలం పందలపాక పంచాయతీలో లైబ్రేరియన్ గాఉద్యోగం జీవితం ప్రారంభించారు. అనంతరం1988లో రామచంద్రపురంమండలం కాపవరంపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ విధులునిర్వహించి వివిధ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధగ్రామపంచాయతీల్లో కార్యదర్శిగాని పనిచేస్తూ ప్రమోషన్ పైకాకినాడ రూరల్, కొత్తపల్లి మండలాల్లో ఈవో పిఆర్డిగా పనిచేస్తూ గత సంవత్సరం జగ్గంపేట మండలంబదిలీపై వచ్చి చివరగా 43 సంవత్సరాలు పనిచేసి డిప్యూటీ ఎంపీడీవో గురువారం గా పదవీ విరమణ పొందారు.జగ్గంపేట శివ పార్వతి ఫంక్షన్ హాల్ లో జగ్గంపేట ఎంపీడీవో మరియు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా వివిధ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్యదర్శులు ప్రజాప్రతినిధులు, తోటి ఉద్యోగులు,సర్పంచులు, బంధువులు ఈయన చేసినసేవలపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేటఎంపీడీవో ఏవీఎస్ చంద్రశేఖర్, పెద్దాపురం డిఎల్పిఓ ఎం. బాలమణి, వివిధ మండలాలు డిప్యూటీ ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు, సర్పంచులు వివిధ మండల పంచాయతీ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంకు ని గుర్తించాలి

## ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ



అనంతపురం(విజయసారథి):అవుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత శాధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో అహుడా విభాగం లోని ప్రణాళిక మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గురువారం నిర్వహించే ఈ సమావేశంలో ఇప్పటివరకు అహుడ అభివృద్ధి పనులపై జరిగిన పురోగతిపై ఇన్చార్జి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలను మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో అహుడా పరిధిలో అవసరమైన ల్యాండ్ బ్యాంక్ ని ఎక్కువగా గుర్తించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎం ఐ జి లేఔట్ లలో జరిగిన అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. అనంతపురం, మడకశిర, కళ్యాణ్ దుర్గం, గుత్తి, పుట్టపర్తి హిందూపురం, పెనుగొండ తదితర ప్రాంతాలలో అ హు డా కు సంబంధించి చేపట్టిన చర్యలు మరియు ప్రస్తుత స్థితిగతులను అధికారుల ద్వారాఅడిగితెలుసుకున్నారు.ముఖ్యంగా అనుమతులు లేని, క్రమబద్ధీకరణ కానీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ లకు కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంటుందని ఇంచార్జ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు నిర్మాణాలకు ఏవైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తెచ్చిన యెడల వాటి పరిష్కారానికికృషిచేస్తామన్నారు. అనుమతులేని క్రమబద్ధీకరణ చేసుకొని వారిపై జిల్లా పంచాయతీ అధికారి సమన్వయం చేసుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకునే విధంగా నోటీసులనుజారీచేయాలన్నారు.నగర ,పట్టణ కేంద్రాలలో ప్రజలకు నివాస యోగ్యమైన ప్రాంతాలకు దగ్గరగా భూములను ఎంపిక చేయాలన్నారు. అహుడా భూ సేకరణ లో పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఆయా లేఔట్స్ లలో డ్రైనేజీ , రోడ్లు, వాటర్ ట్యాంకు తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అహుడా మరియు రెవెన్యూ శాఖ సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అహుడా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్, ఈ ఈ దుష్యంత్, జెపిఓ హరీష్, సర్వేయర్ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు వీలుగా నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(విజయసారథి):పరిశ్రమల స్థాపనకు వీలుగా ఆయా శాఖలు నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా మే 30 వ తేది నుండి జూలై 30 వ తేది వరకు 870 దరఖాస్తులు రాగా 858 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు.మిగిలిన 12 దరఖాస్తులకు కూడా గడువు లోపు అనుమతులను మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 10, కర్మాగారాల విభాగానికి సంబంధించి 1, భూగర్భ జల శాఖ కు సంబంధించి 1 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.పిఎం విశ్వకర్మ కు సంబంధించి 1234 దరఖాస్తులు మంజూరు కాగా ఇందులో 989 యూనిట్లకు రుణాలు మంజూరు అయ్యాయని, మిగిలిన వాటికి కూడా రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్డిఎం ను ఆదేశించారు.ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కు సంబంధించి గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించిన విధంగానే ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వచ్చే సమావేశం నుండి దరఖాస్తులు పెండింగ్ ఉన్న బ్యాంకర్లు కూడా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్డిఎం ను ఆదేశించారు.ఉత్పత్తి లోకి వచ్చిన కొత్త పరిశ్రమలు ప్రభుత్వానికి ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు ఇస్తున్నారా, స్థానికులకు ఎంతమందికి ఇచ్చారు అని వెరిఫై చేసి వివరాలు ఇవ్వాలని కలెక్టర్ ఏపీఐఐసి జెడ్ఎం, పరిశ్రమల శాఖ జిఎం లను ఆదేశించారు.అదే విధంగా ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో అనుమతులు మంజూరు చేసిన పరిశ్రమలు నిబంధనల ప్రకారం కాలుష్య నివారణ, సేఫ్టీ మెజర్స్, తదితర చర్యలు తీసుకుంటున్నారా లేదా అని పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ప్లాట్లు కేటాయించిన వారికి పరిశ్రమల ఏర్పాటులో ఆర్థిక సమస్యలు ఉన్నట్లయితే, వారికి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసి జడ్ఎం, డి ఐ సి జిఎం, ఎల్ డి ఎం లను ఆదేశించారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు నీటి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ర్యాంప్ ప్రోగ్రామ్ (ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 4.0) 2024 - 29 గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, అలాగేపీకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా సచివాలయ సిబ్బంది వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రూ 26 లక్షల 22 వేల రూపాయల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం.పరిశ్రమలకు




ప్రోత్సాహకాల్లో భాగంగా 12 క్లెయిమ్ లకు రూ.26 లక్షల 22 వేల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 12 క్లెయిమ్స్ కు రూ. 26,22,398/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు.కేటగిరీల వారీగా జనరల్ కేటగిరీ లకు 10, ఎస్సీ లకు 2, మొత్తంగా 12 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్ర రావు, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన ప్రతి శిశువుకు ఆధార్ నమోదు తప్పనిసరి

## 5 సం. నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరిగా చేయించాలి

## విదేశీయులు, ఎన్ఆర్ఐ ల ఆధార్ నమోదు విషయంలో క్షేత్ర స్థాయిలో కచ్చితంగా తనిఖీలు జరపాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

కర్నూలు(విజయసారథి):పుట్టిన ప్రతి శిశువుకు ఆధార్ నమోదు తప్పనిసరిగా చేయించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన ప్రసూతి ఆసుపత్రులలో ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి, పుట్టిన శిశువుల ఆధార్ నమోదు తప్పనిసరిగా చేయాలని అధికారులను ఆదేశించారు.5 సం. నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరిగా చేయాలని తెలిపారు. పాఠశాలల్లో పిల్లలకు ఆధార్ అప్డేషన్ పై అవగాహన కల్పించి, వారికి ప్రత్యేక క్యాంపులు నిర్వహించి బయో మెట్రిక్ చేయించాలని జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. విదేశీయులు, ఎన్నారై ల ఆధార్ నమోదు విషయంలో క్షేత్ర స్థాయిలో కచ్చితంగా తనిఖీలు జరపాలని సూచించారు. ప్రతి మండలంలో కనీసం ఒక ఆధార్ కిట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. కోసిగి, కర్నూల్ అర్బన్ మండలాల్లో కొన్ని నకిలీ జనన సర్టిఫికెట్లు జారీ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయని, విచారణ చేసి సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారికి ఆదేశించారు..నకిలీ సర్టిఫికెట్ లు జారీ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఆధార్ కేంద్రంలో సేవల కోసం వసూలు చేసే చార్జీల వివరాలు ప్రదర్శించాలని ఆదేశించారు.ప్రతి పౌరుడు ఎం ఆధార్ మొబైల్ యాప్ ఉపయోగించి తన ఆధార్ వివరాలను సురక్షితంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా ఆధార్ లాక్/అన్లాక్, డిజిటల్ ఆధార్ కాపీ పొందడం, అప్డేట్ స్టేటస్ చెక్ చేయడం వంటి సేవలు పొందవచ్చని తెలిపారు. ఆధార్ను సైబర్ మోసాల నుండి రక్షించేందుకు లాక్ చేయడం పై ప్రజలు శ్రద్ధ వహించాలన్నారు.ఈ



యాప్ పై ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్ అధికారుల కు సూచించారు.సమావేశంలో ఆధార్ టీమ్ మేనేజర్ యస్.యం. జావీద్ యుఐడిఏఐ వారి ఆధ్వర్యములో చేయబోయే అంశాలు, ఆధార్ అప్డేషన్ గురించి వివరించారు.సమావేశంలో జిఎస్ డబ్ల్యూఎస్ జిల్లా అధికారి, జడ్పీ సీఈవో జి.నాసర రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ, జిఎస్ డబ్ల్యూఎస్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి, అడిషనల్ డిఎంహెచ్ఓ భాస్కర్, డీఈవో శామ్యూల్ పాల్, ఎల్ డి ఎం రామచంద్రరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, విక్రమ్ సింహ పోస్టల్ సూపరింటెండెంట్ జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1వ తేదీన జిల్లాకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సభ్యులు బి.పద్మావతి రాక

## - బాలల హక్కులు, బాల్య వివాహాలపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్లో సమీక్ష

## స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి వి.లీలావతి దేవి

నంద్యాల(విజయసారథి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి జిల్లాలో విచ్చేయనున్నట్లు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి వి.లీలావతి దేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఆగస్టు 1న మధ్యాహ్నం రెండు గంటలకు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో బాలల హక్కులు, బాల్య వివాహాలపై గిరిజన, బీసీ, సాంఘిక వసతి గృహ అధికారులు, సహాయ వసతి గృహ అధికారులు, సిడిపిఓలు, డిసిపిఓ, డిసిపియూ సిబ్బంది, వన్ స్టాప్ సెంటర్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com